నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 25 సెప్టెంబర్ 2025

పేజీలు 15





### మృతదేహానికి వైద్యం ఖర్చు రూ.లక్షల్లో

తూముచెర్లకి చెందిన మధు(21) అనే యువకుడికి, గత వారం రోజుల కిందటే చనిపోయినప్పటికీ చికిత్సలు!!

మృతదేహాలపై చావు భాజాల మధ్య డబ్బు వసూలు..

**సవీరా ఆసుపత్రికి వెళితే చావేనా!!**

**బిల్ కట్టకపోతే మృతదేహాన్ని కూడా ఇవ్వని పరిస్థితి**

### కలెక్టర్ గారు.. జర ఇటు చూడండి!!

కిమ్స్ సవీరా ఆసుపత్రిలో మృతదేహానికి చికిత్సలు చేయడం మరువకముందే మరో దారుణం చోటు చేసుకుంది. తూముచెర్లకి చెందిన మధు(21) అనే యువకుడికి, గత వారం రోజులుగా చనిపోయినప్పటికీ చికిత్సలు అందించారు. గుట్టు చప్పుడు కాకుండా శవాన్ని ఇంటికి పంపించి వీలైనంత తొందరగా అంత్యక్రియలు చేయాలంటూ ఆసుపత్రి యాజమాన్యం సూచించినట్లు సమాచారం. కాగా మృతుడు మధు బంధువులు ఆసుపత్రి యాజమాన్యంతో తీవ్రస్థాయిలో వాగ్వివాదం చేశారని తెలిసింది.

# శవాలకు చికిత్సలే
# కిమ్స్ సవీరా
# ప్రత్యేకత!

**చికిత్స పేరుతో లక్షల రూపాయల వసూళ్లు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్**

**జిల్లా కలెక్టర్ గారు జర చూడండి!!**

అనంతపురం జిల్లాలో కిమ్స్ సవీరా ఆసుపత్రి యాజమాన్యం మరణ మృదంగం ప్రతిరోజు వినిపిస్తుంది. డబ్బులు ఉంటేనే ట్రీట్మెంట్ డబ్బులు లేకపోతే ఇసుమంతైనా స్పందించని ఆసుపత్రి సిబ్బంది ఇక్కడికి వెళ్తే చావు తప్ప ఇంటికి రావడం అంటూ ఉండదని, ఆసుపత్రికి వెళ్ళిన వాళ్ళు బోరున్న విలపిస్తున్న పరిస్థితి. నిత్యం పేషెంట్లు వస్తూనే ఉంటారు.. జిల్లా వ్యాప్తంగా కుమ్మక్కైన ఆసుపత్రులు కమిషన్ల కోసం అంబులెన్స్‌లో సవీరాకి ఆసుపత్రికి తీసుకొని వస్తారు ఇక్కడికి రావడంతోనే ఒక్కరోజులోనే రెండు లక్షలు మూడు లక్షలు నాలుగు లక్షలు బిల్లులు వేయడం సవీరా ఆసుపత్రి యాజమాన్యానికి చెల్లుతుంది.

**ఎవరు కమిషన్లు వారికి వెళుతూ ఉండడంతో ఇక్కడ పేషెంట్లు కిటకిటలాడుతూ ఉంటారు..**

తాము హార్ట్ ఆపరేషన్లు చేస్తామని అరుదైన శస్త్ర చికిత్సలు చేస్తామని డబ్బా కొట్టు కుంటూ ఉండే ఆసుపత్రి యాజమాన్యం మృతదేహాలకు కూడా చికిత్సలు చేయడంలో గిన్నిస్ రికార్డును సాధించిన ఆశ్చర్యపోయే అవసరం లేదు. అనంతపురం జిల్లాకి తలమానికంగా ఈ ఆసుపత్రినీ, తేచ్చామని, ఊదరగొడుతూ ఉంటారు యాజమాన్యం. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పేషెంట్లు ప్రతిరోజు వస్తూ ఉంటారు అందులో కొంతమేర సక్సెస్ రేట్ ఉన్నప్పటికీ 90 శాతం మేర చావులే ఉన్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఎవరిని టచ్ చేసిన సవీరా ఆసుపత్రికి వెళ్తే మృతదేహం ఇంటికి రావాల్సిందేనని చెవులు కోరుకుంటున్న పరిస్థితి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఒక కమిటీ వేసి పూర్తిస్థాయిలో విచారణ చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రాజెక్ట్‌లకు భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే, ఏపీ జెన్కో, ఏపీఐఐసి, ట్రాన్స్ కో, సోలార్ పార్కులు, నేషనల్ హైవే 544డి పేజ్ 1, 2, నేషనల్ హైవే 42,67, ఆర్.అండ్.బికి సంబంధించి చేపట్టాల్సిన భూసేకరణ, భూ బదలాయింపులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూ బదలాయిం పులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాడిపత్రి పరిధిలోని తలారి చెరువు, ఆలూరు పరిధిలో సోలార్ పార్క్ కి సంబంధించి తహసిల్దార్, జెన్కో వారు ఇద్దరూ కలిసి డీకేటి

మిగతా 02

సహజంగా రాజకీయాల్లో పొలిటికల్ రౌడీల గురించి వింటున్నాం. అలాంటి వారిపై వచ్చిన సినిమాలను కూడా చూస్తుంటాం. ఆ సినీ ఫక్కీలో రాజకీయాన్ని ఎలా వాడుకోవాలో బాగా ఒంట పట్టించుకున్న ఈ పొరుగు సేవల ఉద్యోగి అనంతపురం జిల్లాని పరిపాలనపరంగా శాసించే జిల్లా కలెక్టరేట్ నే తన గుప్పెట్లో పెట్టుకున్నాడు.

# కలెక్టరేట్‌లో పొలిటికల్ ఉద్యోగి..

**నూతన కలెక్టర్ స్పందించేనా..**

**అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్**

పొలిటికల్ ముసుగులో అవినీతి ఉద్యోగిగా ముద్రపడ్డ ఈ పొరుగు సేవల ఉద్యోగి చరిత్రను ఆధారాలతో నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది. అసలు ఎవరు ఆ ఉద్యోగి.. అతని ఉద్యోగ ప్రస్థానం ఏమిటి.. ఆయన చేసిన అవినీతి వ్యవహారాలతో పాటు బాధితుల అభిప్రాయాలతో ప్రచురించే కథనాల పట్ల నూతన కలెక్టర్ స్పందించే నా..?

**44వ జాతీయ రహదారి వద్ద 10 కోట్లు విలువచేసే భూమి హాంఫట్..**

**వికలాంగుడిని సైతం మోసం చేసి 20 లక్షలు ఎగనామం..**

రెవెన్యూ శాఖలో చక్రం తిప్పుతున్న పొరుగు సేవల ఉద్యోగి...

02



# విచారిస్తాం..
# అవినీతి చేస్తే ఉపేక్షించమ్









**పూడికతీత పనులపై హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రావు వివరణ**

**మేజర్ న్యూస్ కథనాలపై స్పందన**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ లో ప్రచురితమైన రూ. 30 లక్షలు ఉపాధి పనుల్లో దోపిడీ కథనంపై హెచ్ఎల్‌సి ఎస్ఈ సుధాకర్ రావు స్పందించారు. శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని హెచ్ఎల్ సి పూడికతీత పేరుతో లక్షల్లో అటు ఇటు దోపిడీపర్వం సాగుతుందని స్పష్టంగా ప్రచురించాము. దీనిపై విచారణ కూడా జరిగి అవినీతి జరిగినట్లు స్పష్టంగా తేలినప్పటికీ స్వాహా సొమ్ము రికవరీలో ఆ శాఖలో ఉన్నతాధికారులు మీనవే షాలు లెక్కబెడుతున్నారు అన్నట్లుగా విమర్శలు వెల్లువెత్తాయి. ఇంటి దొంగలను కాపాడే పనిలో ఆ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారా

03

## ప్రాజెక్ట్‌లకు భూసేకరణ వేగవంతం చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నివేదికను గురువారంలోగా అందించాల న్నారు. ఏపీఐఐ సీ పరిధిలో రాప్తాడు ఎంఎస్ఎంఈ పార్కుకు సంబంధించి ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్, ఆర్డీఓలను ఆదేశించారు. నేషనల్ హైవే అథారిటీకి సంబంధించి పిపిటి ద్వారా ఎక్కడెక్కడ ఎంతెంత పని పూర్తి అయ్యింది అనేది సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, తిప్పేనాయక్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్, ఆయా శాఖల అధికారులు, తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడుకు విన్నవించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, కాలవ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** రాయదుర్గం అభివృద్ధికి, రాయదుర్గం మార్కెట్ యార్డ్ కు నిధులు మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడును ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతు రెడ్డి, విజ్ఞప్తి చేశారు.. అనంతరం రాయదుర్గం మార్కెట్ యార్డ్ విషయమై కమర్షియల్ కాంప్లెక్స్ లు రైతు విశ్రాంతిభవనం, మరియు కనేకల్లులో అసంపూర్తిగా నిలిచిపోయిన సబ్ మార్కెట్ యార్డ్ సంబంధించిన విషయం చర్చించడం జరిగింది అందుకు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా అయన సానుకూలంగా స్పందించి సుమారుగా నాలుగు కోట్ల రూపాయలు ఒక వారంలోపు శాంక్షన్ ఇస్తానని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చినట్లు తెలిపారు.. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు,మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు గుడిసలపల్లి నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గుమ్మగట్ట ఎంపీడీవో గా వి. జయరాములు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట ఎంపీడీవో గా వి జయరాములు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎంపీడీఓ కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి జయరాములు, మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరిస్తామ న్నారు. మండలంలో అభివృద్ధి చేయుటకు ప్రజలు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు సహాయ సహకారం అందించాలని ఆయన కోరారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణ ప్రమోషన్ పై అనంతపురం వెళ్లగా, వజ్ర కరూరూ పరిపాలన అధికారిగా పదోన్నతపై గుమ్మగట్ట మండల నూతన ఎంపీడీఓ గా బుధవారం బాధ్యతలు చేపట్టాడు.

## తల్లిపాలు అమృతంతో సమానం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తల్లిపాలు అమృతంతో సమానమని, శిశువు రోగ నిరోధక శక్తిని పెంచుతుం దని ఏ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజేశ్వరి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఐదవ వార్డ్ అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఏ సిడిపిఓ శిశువు, చిన్నపిల్లల ఆహారం, తల్లిపాల ప్రాముఖ్యత, అనుబంధ పోషకాహారం పట్ల గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించారు. పుట్టిన ఒక గంటలోపు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. మొదటి ఆరు నెలలు శిశువుకి తల్లిపాలు మాత్రమే పట్టాలని, తల్లిపాలు శిశువు రోగ నిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. గర్భవతులు అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే బాలామృతం, అన్నం, పప్పు, పండ్లు ఆహారంగా తీసుకోవాలన్నారు. తల్లిపాలు తల్లి – శిశువులో బంధం బలపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, శ్వేత నాగు, షహనాజ్, రేణుకా దేవి, సావిత్రి, అంగన్వాడి సహాయకులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా భావం, సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

### అర్బన్ సీఐ మహానంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు సేవా భావం, దేశభక్తి, సామాజిక స్పృహను అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఆదినారాయణ, ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డి. ఆదినారాయణ అధ్యక్షత వహించగా, సీఐ మహానంది ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో సామాజిక సేవలో పాల్గొనేలా చేయడమే జాతీయ సేవా పథకం ఉద్దేశ్యమని చెప్పారు. జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24 నుంచి ఆచరణలోకి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే సేవాభావం, న్యాయకత్వ లక్షణాలు, మంచి వారితో స్నేహం చేయాలని, అదేవిధంగా సన్మార్గంలో వెళ్ళినప్పుడు అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని తెలిపారు. సీఐ మహానంది, ప్రిన్సిపాల్ డి ఆదినారాయణ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలోఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి వెంకటరాముడు, ఎం. పరమేష్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, ఫిజిక్స్ ఆధ్యాపకులు డాక్టర్ రాజేష్, హిందీ అధ్యాపకులు డాక్టర్ కృష్ణవేణి, రాజనీతి శాస్త్రం ఉపన్యాసకులు సిరాజ్ అలీ ఖాన్, గ్రంథాలయ అధ్యాపకులు రాజశేఖర్, కంప్యూటర్ అధ్యాపకులు ఎం సుధాకర్, గణిత శాస్త్ర ఉపన్యాసకులు కే ఆంజనేయులు, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ రమేష్ బాబు ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ ఆనంద్.. డిఆర్ఓ మాలోలాను కలిసిన స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భవాని రవికుమార్..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ ఇటీవల అనంతపురం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ. ఆనంద్ ను బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమా న్ని జిల్లాలో విస్తృతంగా నిర్వహించడంతోపాటు, మొక్కల పెంపకాన్ని పెంపొందించాలని ఇరువురు సంకల్పించారు. అనంతరం డైరెక్టర్ భవాని రవికుమార్ డిఆర్ఓ మలోలాను తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్గా భవాని రవికుమార్ నియమితులు కావడం పట్ల డిఆర్వో మలోల శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ అమలు గురించి ఇరువూరు కాసేపు చర్చించారు.

## కలెక్టరేట్‌లో పొలిటికల్ ఉద్యోగి...

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లా కలెక్టరేట్ లో పొలిటికల్ ఉద్యోగిగా పెత్తనం చెలాయిస్తున్న ఈ పొరుగు సేవల ఉద్యోగికి మరింత ప్రాధాన్యత కల్పిస్తూ కలెక్టరేట్ ఉద్యోగులు తీసుకున్న నిర్ణయం తీవ్ర విమర్శల పాలవుతోంది. జిల్లాలో ఏ తహసిల్దార్ లాగిన్ కావాలన్నా ఇతనికే యాక్సిస్ ఇవ్వడంతో అతని దుందుడుకుతనానికి మరింత ఊతమిచ్చినట్టుంది. అంతేకాకుండా ఈ పొరుగు సేవల ఉద్యోగి జిల్లాలోని వివిధ మండలాల తహసిల్దార్ లా సీలు అందుబాటులో ఉంచుకొని నకిలీ పత్రాలు పై సంతకాలు కూడా చేయించి నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే 44వ జాతీయ రహదారి వద్ద 10 కోట్ల రూపాయలు విలువచేసే భూమిని అధికారులను ప్రలోభ పెట్టి కాజేశాడని కార్యాలయ వర్గాలు అంటున్నాయి. నడవలేని స్థితిలో ఉన్న ఓ వికలాంగుడిని మోసం చేసి రూ 20 లక్షలకు ఎగనామం పెట్టాడని బాధితుడు బాహాటంగానే రాబోతున్నాడు.

## ఓజి మూవీ విడుదల జోష్ లో పవన్ అభిమానులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓసి సినిమా సెప్టెంబర్ 25న పంచవ్యాప్తంగా మూడు భాషల్లో విడుదల కానున్న నేపథ్యంలో బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలు, ఫ్లకార్డులతో అభిమానులు పట్టణ వీధుల గుండా బైక్ ర్యాలీలు, డిజె సాంగులతో సౌభాగ్య థియేటరు వరకు ఉత్సాహంతో హంగామా చేశారు.

## రైతులకు యూరియా పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడిన యూరియా పంపిణీ అనేది కలెక్టర్ల పర్యవేక్షణలలో పంపిణీ చేయబడు తుంది. అందులో భాగంగానే బుధవారం మండల పరిధిలోని బైరా సముద్రం గ్రామంలో రైతులకు యూరియా మండల వ్యవసాయ అధికారి గోపాల్, హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రీలత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లింగన్న, డీలర్ లింగన్న, వెంకటేశులు, సిద్దయ్య, లక్ష్మన్న, జిల్లా శ్రీరాములు పెన్నప్ప, వన్నూరు స్వామి జయన్న తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఎంపీడీవో రంగనాయకులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచా యతీ పురోగతి సూచనల అవగాహన సదస్సు ఎంపీడీవో రంగనాయకుల, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. అవగాహన సదస్సు అధికారులకు, సర్పంచులకు అధికారులకు, ఎంపీటీసీలకు జడ్పిటిసి లకు ఎంపీపీలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రంగనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా మండలాలు, గ్రామాల అభివృద్ధి, వైద్యంతో పాటు, తదితర 8 థీమ్స్ కార్యక్రమాలపై ప్రత్యక్షంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాల, మండలాల, పురోగతికి అవసరాలను సమాచారం పొందుపరచడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి అధికారి ప్రతి గ్రామంలో అభివృద్ధి కొరకు, మండలాల అభివృద్ధి కొరకు సమాచారాన్ని పొందుపరచాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి అధికారి వైద్యం, తదితరులు స్కీములపై అవగాహన కలిగి ఉండాలని అధికారులకు ఎంపీడీవో సూచిం చారు. గ్రామ అభివృద్ధి చెందాలంటే అధికా రులు ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధికి అంచనా సమాచారం పొందుప రచాలని ఎంపీడీవో రంగనాయకు లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంపై అవగాహన తీసుకోండి - సిడిపిఓ పద్మావతి

**కంబదూర్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అండేపల్లి గ్రామంలో



అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాలు ప్రాముఖ్యత పౌష్టిక ఆహారంపై అవగాహన సదస్సును సిపిడిఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిడిఓ పద్మావతి మాట్లాడుతూ ప్రతి మహిళ పౌష్టిక ఆహారం తీసుకోవాలని సిపిడిఓ పద్మావతి తెలిపారు. పుట్టిన గంటలోపే పిల్లలకు తల్లిపాలు తాగించడం ఆరోగ్యకరమ న్నారు. ప్రతి తల్లి ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు పాటు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. రెండు సంవత్సరాల వరకు పిల్లలకు పోషక ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని ఆమె మహిళలకు సూచించారు. ప్రతి ఇంట్లో ఆరోగ్యవంతంగా జీవించాలంటే ఉప్పు నూనె చక్కెర జంక్ ఫుడ్ తగ్గించా లన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు మహిళలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 5.46లక్షల ఎకరాల్లో...

# ఈ పంట నమోదు పూర్తి

**జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇప్పటివరకు 5 లక్షల 46 వేల ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తయిందని, ఈ నెల 30లోపు ఈ పంట నమోదు పూర్తి చేసేందుకు వేగవంతమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మండలంలోని చిన్న ముష్టూర్లో ఏడీఏ ఎస్ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించగా ఉమామహేశ్వరమ్మ హాజరై మాట్లాడారు. రైతులు సాగుచేసిన కంది పంటను పరిశీలించారు. పంటలో వచ్చే చీడపీడలు, తెగుళ్ల నివారణకు వాడవలసిన మందులపై అవగాహన కల్పించారు. కంది పంటలో అక్కడక్కడ వైరస్ తెగులు సోకి ఉన్నట్లు గుర్తించి, దాని నివారణకు పాటించే చర్యలను వివరించారు. వేప నూనె లేదా వేప గింజల కషాయం, లేదంటే నీమాస్త్రాన్ని 2ఎంఎల్ లీటరు నీటికి కలిపి 150 లీటర్ల నీటిలో మొత్తం ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. పూత దశలో వచ్చే మరూక మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు నివారణకు క్లోరోనిట్రా నిల్రోప్ల్ మందును 60ఎంఎల్ 150 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలకు ఈ పంట నమోదు తప్పనిసరి అని రైతులకు సూచించారు. కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందిన ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేల పెట్టుబడి అందుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం మోపిడిలో ఈ పంట నమోదును పరిశీలించారు. మండలంలో ఈ పంట నమోదు 22 వేల ఎకరాల్లో పూర్తయిందని, మిగిలిన పంటల వివరాలతో పాటు ఈ కేవైసీ నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విచారిస్తాం... అవినీతి చేస్తే ఉపేక్షించమ్

▸▸ మొదటి పేజీ తరువాయి

అన్న ఆరోపణల నేపథ్యంలో హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రావు **"మేజర్ న్యూస్"** కథనంపై స్పందించారు. తమ కింది స్థాయి సిబ్బంది ఎవరు అవినీతికి పాల్పడిన ఉపేక్షించమని , కచ్చితంగా విచారణ జరిపించి తప్పు చేసి ఉంటే చర్యలు తప్పవని అధికారి హెచ్చరించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. మరి లక్షలు భోంచేసిన ఆ అసిస్టెంట్ ఇంజనీర్ ఎవరు, ఆయన ఎక్కడెక్కడ ఇదేవిధంగా అవినీతి చేశారు అన్నది **"మేజర్ న్యూస్"** మరో కథనం లో స్పష్టంగా వివరించే ప్రయత్నం చేస్తుంది.

## వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నగరంలోని నడిమివంక వద్ద వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్ట కు వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తొలి స్వతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని పార్టీలకు అతీతంగా నగరంలోనీ నడిమివంక పీటీసీ వద్ద రెండు నెలల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలోనే తేదీని ప్రకటిస్తామన్నారు. వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు జిల్లా వ్యాప్తంగా వడ్డర్లు తరలివచ్చి జయప్రదం చేస్తూ వడ్డెరలంతా ఏకతాటిపై ఉన్నారన్న విషయాన్ని తెలియజేద్దామన్నారు. అలాగే రాజకీయంగా అవకాశం కల్పించే పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు మేయర్ పదవికి అవకాశం కల్పించాలని రాజకీయ పార్టీలకు తెలియజేశారు. కార్యక్రమంలో.. కమిటీ సభ్యులు మల్లెల జయరాం, వడ్డే గోపాలకృష్ణ, వీకే గంగన్న, దలవాయి పెద్ద మారెప్ప, దలవాయి వెంకటనారాయణ, కుంచపు వడ్డే వెంకటేష్ , మల్లెల వేణుగోపాల్, కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, రామచంద్ర, కుంచపు శంకర్, చియ్యేడు రామకృష్ణ, నెట్టికల్లు నారాయణ, చల్లా రామాంజనేయులు, లోక్ నాథ్, నాగార్జున, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

### అన్నపూర్ణ దేవి అలంకారంలో...

# ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కొండ దిగువన కొలువైన ఊరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మూడవరోజు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్, ఫౌండర్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు ఆశ్వీయుజ శుద్ధ తదియ బుధవారం వేకువ జామునే ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి విశిష్ట పూజలు జరిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అలంకరించి అన్నపూర్ణాదేవి అలంకారములో కొలువుదీర్చారు. అనంతరం అన్నపూర్ణాదేవి రూపంలో కొలువైన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ చైర్మన్ కొత్త శరత్ మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దేవాంగుల ఆరాధ్య కుల దైవం అన్నపూర్ణాదేవి రూపంలో ఉన్న ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి ముఖద్వారం ఏర్పాటు





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్తిలో స్థానిక ఋషి డిగ్రికళాశాల సమీపంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయానికి బుధవారం తెల్లవారుజామున బ్రహ్మీ ముహూర్తంలో ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మీమూహూర్తంలో ముఖద్వారం ఏర్పాటు చేయాలన్న వేద పండితులు గురుస్వాములు సలహా మేరకు బ్రహ్మీ ముహూర్తంలో ముఖద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుందుర్పి గ్రామానికి చెందిన ప్రసాద్ మరియు నాగరాజులు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.1,011,16ల విరాళం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి మండలానికి చెందిన ముత్యాలమ్మ, నాగరాజు దంపతులు రూ.1,01,116లు రూపాయలు విరాళంగా అందించారు. మండల కేంద్రంలో స్థానిక ఋషి డిగ్రీ కళాశాల సమీపంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎనుములదొడ్డి వాస్తవ్యులు (బెంగళూరులో నివాసం ఉన్న) ముత్యాలమ్మ నాగరాజు దంపతులు ఆలయనిర్మాణం కోసం తనవంతుగా రూ.1,01,116లు బుధవారం గురుస్వాములకు నగదును అందించి తన భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలో పెద్దఎత్తున ఆలయం నిర్మాణ చేపట్టడం చాలా సంతోషమని ఇందుకు అన్ని రకాలుగా సహకరిస్తున్న ప్రజలందరికీ అయ్యప్ప స్వామివారు కృపా, కటాక్షాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకారంలో తగ్గుపర్తమ్మ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలిసిన తగ్గుపర్తమ్మ శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవిగా అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారకి తెల్లవారుజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలంకరించి శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి రూపంలో కొలువుతీర్చారు. అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలను...

# సద్వినియోగం చేసుకోండి

**: వైద్యాధికారి డాక్టర్ పద్మ**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పద్మ, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. మండలంలోని గడే హూతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాబాల ఉప కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు, గర్భవతులు, కిషోరి బాలికలకు అవసరమైన అన్ని విధాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం అక్టోబర్ రెండవ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు రక్తహీనత నిర్మూలన, క్యాన్సర్, పోషకాహార ఆవశ్యకత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్, సూపర్వైజర్ సరోజమ్మ, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పావని, వరలక్ష్మి, చంద్ర, అంగన్వాడీ కార్యకర్తలు చంద్రమణి, సోమేశ్వరి, శశికళ, సరోజ, ఆశా కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి, మల్లిక మహిళలు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో పంట దిగుబడులు సాధ్యము



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలోని దోశలుడికి, సంగాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రైతులు వివిధ పంటలలో సాగు వివరాలు మరియు యాజమాన్య పద్ధతులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి లీనా వసుంధర మాట్లాడుతూ కందిలో మారుక మచ్చల పురుగు ఆకులను పూతను పిందెను ఆశించి గూడు చేసి గూడు లోపలే ఉంటూ విత్తనాలను తిని కాయలను డొల్ల చేస్తుంది. దీనికి ఇండాక్సా కార్స్ ఒకటి ఎంఎల్ పాస్ లోన్ 2ఎమ్ఎల్ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలి, వరిలో కాండం పిలిచే పురుగు నివారణకు కార్బో ఫ్యూరాన్ 3 జ గుళికలు టెన్ కేజీలు ఒక ఎకరానికి చల్లుకోవాలి, సుడిదోమ నివారణకు కాళీ బాటలు రెండు ఎంపీలకు 20 సెంటీమీటర్లు తూర్పు పడమరగా తీసుకోవాలి, పైమెట్రోజెన్ 50 శాతం డబ్ల్యుజి 0.6 జి లేక డైనోరాన్ 20 ఎస్ జి 0.4జి ఒక లీటరు నీటికి కలిపి మొదలపై పురుగుమందు పడే విధంగా పిచికారి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా 118 టన్నుల యూరియా వచ్చిందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ రాజ్యలక్ష్మి, వీఏఏ అఖిల్, రైతులు రామకృష్ణారెడ్డి, నాగభూషణం, రామ్మోహన్ రెడ్డి, యశోద సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

SAMPATH KUMAR. R
ADVOCATE BAL.,LL.B.,LL.M.,

PUBLIC NOTICE

Public are hereby informed that our clients intend to purchase the Schedule Property mentioned herein below from the owner thereof, namely, Dharmavarapu Ramanjineyulu S/o D. Subbanna, permanent resident of Ramanathapuram, Amadaguru Mandalam, Kadiri Taluk, Sri Satya Sai District, who has represented that he is the absolute owner and in possession of the Schedule Property with unrestricted rights of alienation over the same.

Public are notified that, any person having any right, title, claim or interest in the Schedule Property or any objection/s of any manner whatsoever to the above transaction are hereby called upon to notify the undersigned with supporting documents within **15 (Fifteen) days** from the date of this notice. If no such claim is received, it would be deemed that the said owner has a clear and marketable title to the Schedule Property as mentioned herein below and that no person has any claim over the Schedule Property and/or claim/s if any, will be deemed to have been waived.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the agricultural dry lands bearing Sy. Nos. 12-A and 12-B, LPM No. 29, totally ad-measuring 02 Acres 50 Cents, situated at Ramanathapuram Village, Amadaguru Mandalam, Kadiri Taluk, Sri Satya Sai District and bounded on the:
East by : Sy. No. 6, LPM No. 13, Govt Land;
West by : Sy. No. 6, LPM No. 13, Govt Land;
North by : Sy. No. 6, LPM No. 13, Govt Land;
South by : Land belongs to Pappuri Ravindra in Sy. No. 12-A and 12-B, LPM No. 28

Sd/-

Sampath Kumar. R
Advocate
Devanahalli,
Bangalore – 562 110,
Date: 24.09.2025 Mobile No. 9481805962

*Res Off: No. 186, Central Shire (Sitara) Layout, Bommanahalli Road, Ward No. 20, Devanahalli, Bangalore – 562 110*
*Mobile No. +91 9481805962, Email: sampathlegali@gmail.com*



# లేపాక్షి పెద్ద చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు..

మండల కేంద్రమైన లేపాక్షి పెద్ద చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. కొంతమంది జెసిబి నిర్వాహకులు , ట్రాక్టర్ల యజమానులు లేఅవుట్లు వేస్తున్న వారితో అధికంగా నగదు వసూలు చేసి అంతా మేమే చూసుకుంటామని తెలిపి తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయంపై విలేకరులు ప్రశ్నించగా వీడియో, ఫోటోలు కాకపోతే ఏమైనా తీసుకోండి అంటూ విలేకరులపై దబాయిస్తూ ఇది ఓ టిడిపి నాయకుడికి చెందిన వారు తవ్వకాలు చేపడుతున్నారంటూ బాదులిచ్చారు.



## టిడిపి నాయకుల పేరు చెప్పుకొని తవ్వకాలు..

### అధికారులు సెలవులో ఉన్నారని ఆడిందే ఆట పాడిందే పాట.

హిందూపురం/లేపాక్షి మేజర్ న్యూస్:

ఈ విషయమై ఆ టిడిపి నాయకునితో అడగగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే పని మా నాయకులు ఏమి చేయరని ఆ నాయకుడు వాపోయాడు. ప్రైవేట్ వ్యక్తులు అధికార పార్టీల పేర్లు చెప్పుకొని తమ సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ప్రాంతానికి చెందిన ఇరిగేషన్ ఏఈ సెలవులో ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది ఇప్పటికైనా

### డీఈ శైలేశ్వర్ రెడ్డి వివరణ

హిందూపురం ప్రాంతంలో ఒకే ఒక చోట మాత్రమే అనుమతి తీసుకున్నారని లేపాక్షి, చిలమత్తూరు ప్రాంతాల్లో ఏ ఒక్కరు అనుమతి తీసుకోలేదని వాపోయారు మా దృష్టికి వచ్చింది కావున చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



అధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. టిడిపి నాయకులు కూడా స్పందించి టిడిపికి చెడ్డ పేరు తెచ్చే అవకాశం ఉంది కాబట్టి ఇలాంటి పనులకు పాల్పడుతున్న జెసిబి, ట్రాక్టర్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరుతున్నారు.

## అట్టహాసంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం...





### ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి భారీగా తరలి వెళ్లిన జనసైనికులు..

### ముఖ్యఅతిథిగా హాజరైన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకార వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బుధవారం విజయవాడ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రధాన కార్యాలయంలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లీలా కృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి హాజరు కాగా.. పత్తి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి జనసైనికులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకరణ అనంతరం పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తమ చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. రైతుల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తామని పత్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు.



## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎంపీ పార్థసారథి

### రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవి మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ కనకదుర్గ దేవి మాతను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు పార్థసారథి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పవిత్రమైన దేవీ నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండి, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి రైతులకు పంటలు చేతికి రావాలని, నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ దేవి మాత ఆశీస్సులు వారిపై ఉండాలని కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రజలపై కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు వారిపై ఉండాలని ఆయన దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, రామలింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబుకు రుణపడి ఉంటా

### రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లోకేష్ యాదవ్

### ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

### బాలలోకేష్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా బాల లోకేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన డైరెక్టర్ బాల లోకేష్ యాదవ్ కు సురేంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ బాల లోకేష్ యాదవ్ మాట్లాడుతూ కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కు రుణపడి ఉంటానని లోకేష్ యాదవ్ అన్నారు. పార్టీలో క్రమశిక్షణతో ప్రతి కార్యకర్త నడుచుకోవాలని, తెలుగుదేశం పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా నన్ను ఎమ్మెల్యే సురేంద్రబాబు నాకు రాష్ట్ర డైరెక్టర్ అవకాశం కల్పించారని మా కుటుంబం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబుతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని నూతన డైరెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు నూతన డైరెక్టర్ ఘన సన్మానం చేశారు.

## బూదిగుమ్మలో బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారుబాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి బాల త్రిపుర సుందరీ దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బుధవారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు కీర్తిశేషులు జయన్న స్వామి భార్య కళావతమ్మ కుటుంబం సభ్యులు (రామ సాగరం గ్రామం).

## బెలుగుప్పలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలోనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, మారెమ్మ ఆలయంలో, బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో పూజలు అందు కున్నారు, శరన్నవరాత్రులలో భాగంగా బుధవారం అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హోమాలు అనంతరం అమ్మవారికి శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు, విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణతో దుర్గామాత పూజలు అందుకుంటారనీ, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కలు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

# గ్రామాలలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టాలి

## – దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దళిత, గిరిజన గ్రామాలు, కాలనీలలో పోలీస్ శాఖ ఆధ్వర్యం లో పల్లెనిద్ర కార్యక్రమాలు చేపట్టాలని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు కోరారు. బుధవారం నగరంలో ఆయ న దళిత సైన్యం అనంతపురం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి కదిరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పాలచర్ల పెద్దన్నతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అనేక దళిత, గిరిజన గ్రామాలు,వాడలు అభివృద్ధికి నోచుకోక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, భూముల సమస్యలు, స్మశాన వాటికల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, మరోవైపు దళిత గిరిజనులపై కుల వివక్ష, దాడులు పెరిగిపోతున్నాయని, పల్లెనిద్ర కార్యక్రమాలు చేపట్టాలని రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ఏపీ ముత్యాలు కోరారు. ఈ పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం ద్వారా గ్రామాలలో ఎస్సీ ,ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు శాంతి భద్రతలు, ఘర్షణలు అదుపులో ఉంటాయని ముత్యాలు తెలిపారు. చదువుకున్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లాకు చేరిన 862.23 టన్నుల యూరియా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కోరమండల్ కంపెనీకి చెందిన 862.23 టన్నుల యూరియా బుధవారం జిల్లాకు చేరుకున్నట్లు వ్యవసాయ శాఖ అనంతపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. వచ్చిన యూరియాను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు , రైతు సేవా కేంద్రాలకు336 టన్నులు, ప్రైవేటు డీలర్లకు, మన గ్రోమోర్ సెంటర్లకు 526.23 టన్నులు చొప్పున పంపిణీ చేయనున్నట్లు ఏడీఏ తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# బంగారు పతకాల హీనా పైజా

## అనంత వేదికగా జరిగిన టోర్నీలో రెండు పతకాలు



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరు కు చెందిన చిన్నారి హీనా పైజా అనంతపురంలోని రాంనగర్ లో ఉన్న స్కేటింగ్ అకాడమీ లో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి రెండు బంగారు మెడల్స్ ను సాధించుకుంది. 6 నుంచి 8 సంవత్సరాల లోపు ఉన్న కేటగిరిలో భాగంగా రింక్ 1, రింక్ 3 విభాగంలో వరుసగా రెండు బంగారు మెడల్స్ సాధించుకుంది. ఆమె చిన్నతనం నుంచే అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వరుసగా పతకాలతో ముందుకు దూసుకెళ్తోంది. జిల్లా నుంచి రాష్ట్ర జోనల్ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో వరుసగా విజయాలు సాధించి అనంతపురం కీర్తిని దేశానికి చాటి చెబుతోంది. ఆమెను అత్యుత్తమంగా తీర్చిదిద్దిన కోచ్ అంజి అందిస్తున్న ప్రత్యేక శిక్షణ ఆమెను మెడల్స్ సాధించడంలో ప్రత్యేకంగా గుర్తింపును అందిస్తోంది. ఆమె ప్రస్తుతం నగరంలోని లక్ష్మీ సినర్జీ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు చిన్నారిని అభినందించారు. మరిన్ని మెడల్స్ సాధించాలని పిలుపునిచ్చారు.

# కక్షలు వద్దు... చదువు, అభివృద్ధిలే ముఖ్యం

పెద్దవడగూరు, మేజర్ న్యూస్: మండలం లో పర్యటించి తాడిపత్రి ఏఎస్పీ కక్షలు, కార్పణ్యాలు వద్దు... చదువు, అభివృద్ధిలే ముఖ్యమని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. సమస్యాత్మక గ్రామమైన పెద్దవడగూరు మండలం క్రిష్టిపాడు లోబుధవారం పర్యటించి గ్రామస్తులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలున్నా వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. అంతేగాని ప్రతి సమస్యకు గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైల్లో ఉంటారన్నారు. జైలు శిక్ష అనుభవించి మీరు బయటకు వచ్చేసరికి మీకున్న వయసు అయిపోతుంది మీ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుంది కాబట్టి ప్రతిదీ చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. ఇంకా ఏవైనా మీకు సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్ కు వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుంచి ఎటువంటి గొడవగాని సమస్యలు గాని లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఓపికి దారేది..

## – ఇబ్బందులు పడుతున్న రోగులు

## – చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు బాధలు వర్ణనాతీతంగా మారాయి. ప్రతిరోజు వేల సంఖ్యలో రోగుల తాకిడి ఉంటుందని చెప్పుకుంటున్న అధికార యంత్రాంగం ఓపి జరిగితే కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మనుగడ ఉండదనే ఇంగిత జ్ఞానాన్ని మరిచిపోయారు. రోగులకు సేవలు అందించే క్రమంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఆసుపత్రికి నిధులను కేటాయించడమే కాకుండా ఇక్కడి వైద్యులకు కేటాయించారు. అయితే ఓపికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు దేవుడెరుగు ఓపి వద్ద ఎలాంటి జాగ్రత్తలు పాటించకపోవడంతో వాటిని తీసుకునేందుకు రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారాలపై సమీక్ష నిర్వహించి వాటిని పూర్తిగా నివారించేందుకు చర్యలు చేపట్టాల్సిన బాధ్యతను పూర్తిగా మరిచిపోయారు. ఉన్నతాధికారులు తమ ఏసీ గదులను వదలకుండా కేవలం పెత్తనం చెలాయిస్తూ కాలాన్ని గడుపుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న అనేక అంశాలను ఆధారంగా చేసుకుని సంబంధిత వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడంతో ఇవి రోజురోజుకు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లుగా వెల్లడవుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఓపిఐపి సేవలు రోజుకు మూడు వేల వరకు జరుగుతోంది. వాటికి అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు చేయాల్సిన అధికార యంత్రాంగం వాటిని పట్టించుకోకుండా వసతుల కల్పనలో పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారు. అయితే సమస్యను దాటవేయడంలో సిద్ధహస్తులుగా మారిన అధికార యంత్రాంగ త్రయం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆసుపత్రిని పూర్తిగా దిగజారే ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కేవలం చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవతో తమ బాధ్యతగా భావించి రోగులకు సేవలను అందించాలని కోరుతున్నారు.

# మత పెద్ద ముసుగులో బాలికపై అత్యాచారం – బాలిక ప్రసవం!

## ఆ బాలికకు బాసటగా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ ముందు హిజ్రాలు ఆందోళన!

## కామాంధుడు ఫయాజ్ బాష మంగళూరుకు పరారి పోలీసుల విచారణ.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని తపోవనం వద్ద మూడు నెలల క్రితం మత పెద్ద ముసుగులో ఫయాజ్ భాష తన ఇంట్లో పనికి తెచ్చుకున్న బాలికపై పలుమార్లు అత్యాచారం చేసి కడుపు చేశాడు ఈ కేసు విషయంలో ఫోక్సో కేసులో రిమాండ్ కు పోయి బెయిల్ పై ఇటీవలే వచ్చాడు ఆ బాలిక తొమ్మిది నెలలు నుండి బాలికను ప్రసవించింది.ఆ బాలికకు బాసటగా హిజ్రాలు నిలిచారు. ఆ బాలికకు న్యాయం చేయాలని ఆర్థిక భరోసా ఇవ్వాలని కామాంధుడు ఫయాజ్ భాష ఆస్తులను జప్తు చేసి ఆ బాలికకు న్యాయం చేయాలని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన మహిళా డిఎస్పి మహబూబ్ బాషా పూర్తిస్థాయిలో విచారణ చేసి బాలికకు భరోసా,,పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో హిజ్రాలు వెనుదిరిగారు బాలికకు ఎల్లవేళలా అండగా, ఉంటామని బాలికకు బాలిక తల్లిదండ్రులకు హిజ్రాలు భరోసాను ఇచ్చారు.

# బంగారు కుటుంబాలపై శిక్షణ



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సచివాలయ ఉద్యోగులకు పలు పంచాయితీ మండల స్థాయి అధికారులకు ఎంపీడీవో బారెన్ సాహెబ్ పి 4 పై బంగారు కుటుంబాలపై అవగాహన కల్పించారు ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఈ ఓ ఆర్ డి శ్రీదేవి మండల విద్యాధికారి రాముడు ఉపాధి హామీ పథకం ఏపీఓ విజయభారతి సచివాలయం సిబ్బంది పంచాయితీ సర్పంచులు కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో బంగారు కుటుంబం పై ఆరా తీసి అవగాహన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు

# పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



ఆత్మకూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం ఉదయం 10-00 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో అనంతపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి వన్నూర్ స్వామి పర్యవేక్షణ లో దేవస్థానము లో హుండీ లెక్కింపు నిర్వహించగా మూడు మాసములకు గాను రూ.11,31,235-00 ఆదాయము వచ్చింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది , వీరభద్ర , భ్రమరాంబ సేవా సమితి సభ్యులు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# మోతాదుకు మించి యూరియా వాడవద్దు

## – అనంతపురం రూరల్ ఏవో వెంకట్ కుమార్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రైతులు తమ సాగు చేసిన పంటలకు మోతాదుకు మించి యూరియా వాడకం ద్వారా భూ స్వభావం దెబ్బతింటుందని అనంతపురం రూరల్ ఏవో వెంకట్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కొడిమి, నరసనాయునికుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో ఏవో వెంకట కుమార్ రైతులతో సమావేశాలు నిర్వహించి మాట్లాడుతూ పంటల సాగుకు అవసరమైన యూరియా ప్రతి రైతుకు అందిస్తామని, ఎలాంటి ఆందోళన పడొద్దని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని, దీని వల్ల తక్కువ లిక్విడ్ యూరియా మందుతో ఎక్కువ విస్తీర్ణంలో వాడుకోవచ్చునని తెలిపారు. యూరియా వాడకంతో క్యాన్సర్ కారకాలు ఉత్పన్నమవుతాయని తెలిపారు.యూరియాకు ప్రత్యామ్నాయంగా కాంప్లెక్స్ ఎరువులను భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా వాడాలని సూచించారు. అలాగే ప్రతి రైతు తమ పంటను ఈ పంట నమోదు చేయడంతో కలిగే ప్రయోజనాలను ఏవో వివరించారు. తప్పనిసరిగా ప్రతి రైతు తమ వ్యవసాయ సిబ్బందితో ఈ పంటను నమోదు చేయించుకోవాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో రాయితీ జిప్సం అందుబాటులో ఉందని, రైతులు ఆర్ బి కే రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి 50 కేజీల బస్తాకు రూ. 187 రూపాయలు చొప్పున చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, రైతులు, ఏఈఓ మల్లికార్జున, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలను పరిష్కరించండి

### – అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి



చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్): నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని.. అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన సమావేశాల్లో జీరో అవర్లో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల రోడ్ల సమస్యలు లేకుండా చేసినప్పటికీ.. ఇంకా కొన్ని రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. అనంతపురం సమీపంలోని టమోటా మండీల దగ్గర నుంచి వయా కనగానపల్లి మీదుగా చిగురచెట్టు వరకు, తగరకుంట నుంచి ఎగువపల్లి, తగరకుంట నుంచి నూతిమడుగు, ఈనాడు ఆఫీస్ దగ్గర నుంచి చిగిచర్ల వరకు ఉన్న ప్రధాన రోడ్లు వేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా యాలేరు తగరకుంట గ్రామాల మధ్యలో ఓపెన్ చేసిన రోడ్డు పనులు ప్రస్తుతం ప్రారంభించామన్నారు. ఇంకనూ సుమారుగా 15కిలోమీటర్ల రోడ్డు పనులు నిధులు లేక ఆపాల్సి వస్తోందన్నారు. ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు సౌకర్యం కోసం మరియు నియోజకవర్గంలోని ఇతర రోడ్ల నిర్మాణాలకు సుమారు 150కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా దీనిని వెంటనే పరిగణలోకి తీసుకోవాలన్నారు.

## మహిళా సంఘాల లావాదేవీలు గురించి అవగాహన



రామగిరి మేజర్ న్యూస్: 2029 సంవత్సరం లోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు "ఉల్లాస్ – అక్షర ఆంధ్ర" కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామగిరి మండలానికి మొదటి దశలో 1900 మంది నిరక్షరాస్యులను అక్షరాస్య లుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించడమైనది. వయోజన విద్య, డి ఆర్ డి ఏ, ఎన్ఆర్ జిఎస్ శాఖల ఆధ్వర్యంలో 1600 మంది పొదుపు సంఘాల మహిళలను,300 మంది ఉపాధి హామీ పథకం లబ్దిదారులు పురుషులను అభ్యాసకులుగా గుర్తించి వారికి ప్రతి పదిమందికి ఒక వాలంటీర్ టీచర్ తో సాయంత్రం చదువు చెప్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా రామగిరి మండలం మహిళా సమాఖ్య భవనంలో వాలంటీర్ లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బాలకృష్ణుడు , రామగిరి మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్, వయోజనవిద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ,ఏపిఎమ్ అనసూయమ్మ , ఏపిఓ శంకర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య,సీసీ లు సోము , అకౌంటెంట్ లు, అనిమేటర్ లు, ఉపాధిహామీ ఫీల్డ్అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ



రామగిరి మేజర్ న్యూస్: దేవీ నవరాత్రుల సందర్భంగా హిందూ దేవాలయాలలో తొమ్మిది రోజులపాటు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి కృపకు పాత్రులు అవుతుంటారు. రామగిరి మండలం లోని కొత్త గాదికుంటలోని ఎల్లమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ కాపులు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారికి కుంకుమార్చనలు, ఆకు పూజ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని కొత్తగాది కుంట పరిటాల సాయి పేర్కొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు డీలర్లకు పంపిణీ

అమడగూరు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ఉన్న చౌక ధాన్యపు డిపోలలోని 9639 రేషన్ స్మార్ట్ కార్డులు తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తాసిల్దార్ రామ్ నాథ్ రెడ్డి, సిఎస్టిటి రమాదేవి, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డీలర్లకు అందించారు. మండల పరిధిలోని మండల వ్యాప్తంగా 29 చౌక ధాన్య డీలర్లకు 9639 రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తహసీల్దార్ రామనాథ్ రెడ్డి, సివిస్ డిటీ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జివిస్డబ్ల్యు సిబ్బంది, డీలర్లు, కూటమి నాయకులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి డోర్ డెలివరీ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణారెడ్డి, విఆర్ఓ లు, డీలర్లు పాల్గొన్నారు.



### ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశం అభివృద్ధి..

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

### మెగా రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో దేశ చిత్రపటంలో భారతదేశ నెంబర్ వన్ గా అభివృద్ధి చెందుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతుందని శ్రీ సత్య సాయి జిల్లా బీజేపీ అధ్యక్షుడు జీఎం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయలక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ జీఎం శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 100మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. యువకులకు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సర్టిఫికెట్ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించనున్నామని రెడ్ క్రాస్ ఛైర్మన్ జీయం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఫ్తాబ్, వినోద్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, అనిల్ కుమార్, సేవా పక్వాడ్ కార్యక్రమాలు ఇంచార్జ్ పూల గంగాధర్, కో ఇన్చార్జ్ వెంకటాచలం, శంకర్ రెడ్డి, నాగరాజు యాదవ్, ముంతాజమ్మ, లక్ష్మీ దేవమ్మ , కాచర్ల హరీష్, భజంత్రీ శంకర అశోకు శంకర్ రెడ్డి వెంకటేష్ పార్వతి బాయి, గంగం పల్లి సుబహాన్, కురుబ మహేంద్ర, కలీమ్ ఖాన్, మామిడి కాయల హరి ప్రసాద్, అమానుల్లా, ఉస్మాన్ ఖాన్, లక్ష్మి శాంతమ్మ, బిజెపి తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓజి సినిమా విడుదల సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజి ( ఓజస్ గంభీర ) సినిమా విజయఢంకా మోగించాలని కోరుతూ పురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో స్థానిక సుగూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101కొబ్బరికాయలు కొట్టి వందలాది మంది అభిమానుల నడుమ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రవర్తి (చక్రి) మాట్లాడుతూ తమ నాయకుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా సూపర్ హిట్ కొడుతుందని ఈ సినిమా అందరికి ఆదర్శంగా ఉంటుందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జీఎస్టి తగ్గించింది.. ఆర్భాటాల కోసమా?

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవూఫ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం దసరా కానుకగా జీఎస్టి పన్ను తగ్గించడం పట్ల హిందూపురం కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు రవూఫ్, ఎంకే యూనుస్ విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను విషయంలో తీసుకొన్న నిర్ణయం సరైనది కాదని ఈ పన్ను వల్ల సామాన్య ప్రజలకు వరిగేదేమీ లేదని, ఈ పన్ను కేవలం శ్రీమంతులకు తమ ఆదాయ వనరులను కాపాడుకునేందుకు ఆసరాగా ఉంటుందని వాపోయారు. జీఎస్టి పెంచింది మీరే ఇప్పుడు ఓట్ల కోసం తగ్గిస్తున్నది మీరే జీఎస్టీ తగ్గించినందుకు పాలాభిషేకాలు ఆడంబరాలు చేస్తున్న నాయకులు జీఎస్టి పెంచినప్పుడు ఎందుకు పెంచారు అని ప్రశ్నించలేదన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని వారు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : గత నెల 9వ తేదీన ధర్మవరం ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో జీవనజ్యోతి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్ చరణ్, ఎనిమిదో తరగతి చదువుతున్న ఎస్. విక్కీ, ఆర్ వరుణ్ ఉత్తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెడ్ మిస్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25, 26వ తేదీలలో కర్నూల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మా పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్స్, సిస్టర్ సుజాత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అభినందనతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం లోని జీవం వాండ్లపల్లి వద్ద గల ఎన్టీఆర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న విద్యుత్ సమస్యను బుధవారం ట్రాన్స్కో అధికారులు పరిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోల్స్ తో పాటు వైర్లు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ పనులను మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్ తదితరులు వెళ్లి పరిశీలించి పనులు చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంత్రి సవిత అమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

### టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్ దాతృత్వం

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముళ్ళచెట్ల తొలగిపు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ముళ్ళపొదలు, పిచ్చి మొక్కలతో వైద్య ఆరోగ్య సిబ్బంది, 108 సిబ్బంది, రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో పాములు వస్తుండటంతో మెడికల్ ఆఫీసర్ అఫ్తాబ్ మరియు డాక్టర్ వినోద్ కుమార్ లు టీడీపీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ కు సమస్యను తెలిపారు. దీంతో నిమ్మల శ్రీధర్ వెంటనే స్పందించి, జెసిబి వాహనం ద్వారా ముళ్ళ చెట్లు తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. ఆసుపత్రి ఆవరణం జేసీబీ ద్వారా తొలగించారు. దీంతో నిమ్మల శ్రీధర్ దాతృత్వానికి, ప్రజాసేవకు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, రవినాయక్, అమానుల్లా, కురుబ మహేంద్ర, మామిడి కాయల హరి ప్రసాద్, కలీమ్ ఖాన్, మహబూబ్ బాషా, నరేంద్ర, ముని, మహేష్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక కళ్యాణ మేళా



కదిరి, మేజర్ న్యూస్ : ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త లో భాగంగా బుధవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద లోక కళ్యాణ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్ సుధారాణి లు హాజరయ్యారు. కార్యక్రమంలో వీధి విక్రయదారులు, వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రత్యేకంగా ఉచిత హెల్త్ క్యాంప్ సైతం నిర్వహించారు. సమావేశంలో 20062 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. పీఎం ఎస్ వి నిధి 2.0 పథకం ద్వారా 262 మంది లబ్ధిదారు లతో దరఖాస్తు తీసుకోవడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ రెడ్డమ్మ, టౌన్ ప్రాజెక్టు అధికారి సతీష్ కుమార్, సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలకు ఆర్థిక సాయం




కదిరి , మేజర్ న్యూస్: పట్టణంలోని సైదాపురం కు చెందిన లక్ష్మీదేవి రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతోంది. హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ సంస్థ ద్వారా బాధితురాలు చికిత్సల కోసం అసిస్టెంట్ విద్యుత్ ఇంజనీర్ జి. స్వప్న రూ. 15,000 ఆర్థిక సాయం అందించి నట్లు సంస్థ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. హైదరాబాద్ ఎయిర్ డొనేషన్ ఫర్ క్యాన్సర్ పేషెంట్ శివ సైతం సంబంధించి సాయం చేశారన్నారు. బాధితురాలు ఇంజనీర్ స్వప్న, శివ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీదేవి ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయక్ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

## పులిగుండ్లపల్లిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని పులిగుండ్లపల్లి గ్రామ పంచాయతీ పులిగుండ్లపల్లి గ్రామంలో బుధవారం ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ లో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభి యాన్ ను నిర్వహించారు. తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ అష్ఫాఫ్, డాక్టర్ ఆశ్రిత హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ అస్రిత మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ లో రక్తపోటు, మధు మేహం, నోటి క్యాన్స ర్, రొమ్ము క్యాన్సర్, గర్భశయ క్యాన్సర్, కిషోర బాలికలు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి లె ప్రసి, మానసిక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేది నుండి అక్టోబర్ 2 తేది వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో పులిగుండ్లపల్లి సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి ,డాక్టర్ లక్ష్మీన రసయ్య, హెల్త్ సూపర్వైజర్స్ రామ్మోహన్, ఏఎన్ఎం సుజాత, తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ, హెల్త్ అసిస్టెంట్, ఆశ వర్కర్ లు, అంగన్వాడీ కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## సీడీపీఓ లలిత ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ఐసిడియస్ కార్యాలయంలో సీడీపీఓ లలిత ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ లెవెల్ లో పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిశువులు,చిన్నపిల్లల ఆహారం గురించి, తల్లి పాల ప్రాముఖ్యత గురించి అనుబంధ పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సీడీపీఓ లలిత తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ,ప్రసూతి తల్లులకు ఐవైసిఎఫ్ కౌన్సిలింగ్ చేయడంతో పాటు నాలుగు ప్రధాన భాగాలు గురించి తెలియజేశారు.శిశువు పుట్టిన వెంటనే గంటలోపు తల్లి పాలు అందివ్వాలి.ఆరు నెలల శిశువుకి తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని నీరు,పాలు, పండ్ల రసం ఏవీ ఇవ్వకూడదని తెలిపారు.తల్లిపాలు శిశువుకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని బాలామృతం,అన్నం, పప్పు, పండ్లు చిన్న పరిమాణంలో అందించాలని తెలిపారు.అనంతరం పోషన్ మా 2025లో భాగంగా పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోషకాహార నిపుణులు సుధారాణి,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధుర మీనాక్షి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



కదిరి, మేజర్ న్యూస్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి. ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మధుర మీనాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని విశేషాలంకరణ గురించి, పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. భక్తులకు ఆలయ అర్చకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.

# అన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, శిల్పకళా రామంగా పేరుగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర ఆలయం లో వెలసిన దుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక అలంకరణ లో మూడవ రోజు అయిన బుధవారం భక్తులకు అన్నపూర్ణేశ్వరి గా దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని అన్నపూర్ణేశ్వరి దేవిగా ఆలయ ప్రధాన అర్చకులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ , లేపాక్షి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఓ ప్రత్యేకతను సంతరించుచున్నాయన్నారు.



శిల్పకళా రామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయానికి శరన్నవరాత్రి ఉత్సవాలను తిలకి ఎందుకు ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా పర్యాటకులు తరలివస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఈవో నరసింహమూర్తితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే



బుక్కపట్నంమేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మక్బుల్ హుస్సేన్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గాంధీజీ శత సంవత్సరం సందర్భంగా ఎన్ఎస్ఎస్ దేను 1969 నుండి నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు తెలియజేశారు. డాక్టర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ నినాదం "నా కోసం కాదు మీ కోసం" అనే విషయాన్ని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి సేవ చేయాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా విద్యార్థుల చేత ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞను చేయించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి ఓబులేసు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. విద్యార్థుల కళాశాల ఆవరణమును పరిశుభ్రపరిచినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దస్తగిరి నాగేంద్ర ఆనంద్ భారతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: స్త్రీల ఆరోగ్యం బల మైన, శక్తివంతమైన కుటుంబానికి పునాది అని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యా ధికారి డాక్టర్ కమల్ రోహిత్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మద్దకవారి పల్లి నందు నిర్వహిం చిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్యాధి కారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ల సంయుక్త నిర్వహణ తో జరుపబడు తోందని, కార్యక్రమం లో భాగంగా స్త్రీలకు మొదటి, సమున్నత, అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పలు ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జయ చంద్ర, నారాయణప్ప, సాకి వేలు శ్రీనివాసు లు, ప్రసాద్, రంగనా థ్, కిష్టప్ప, నాగరాజు, తలారి అంజి, శాంతమ్మ, నారాయణ స్వామి, శ్రీనివాసులు, కూతల కిష్టప్ప, సుశీలమ్మ, ఆరోగ్య సిబ్బంది ప్రమీల, బిందు భార్గవి, అఖిల, మాధవి లత, గోపాల్ నాయక్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి, సిబ్బంది, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా మల్లాలమ్మ అమ్మవారు



కదిరి, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రి ఉత్స వాలలో పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి వద్దనున్న శ్రీ మల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మల్లాలమ్మ అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా ఆల అర్చకులు అలంకరణ గావించి, పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. బత్తలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో కొత్త బావి గంగమ్మ అమ్మవారు



నల్లమాడ, మేజర్ న్యూస్ :దసరా దేవీ నవరా త్రుల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని నల్లమాడ లో కొత్త బావి గంగమ్మ ఆలయంలో మూడవ రోజు అన్నపూర్ణదేవి అవతారంలో పూజలు అనుకున్నారు. మండ లంలోని ప్రజలు అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహిం చారు. పూజా కార్య క్రమంలో భాగంగా బుధవారం టి. వెంకటేశులు, పెయింటర్ ప్రసాద్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




పెనుకొండ మేజర్ న్యూస్: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. జయప్ప ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని నిర్వహిం చాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా జయప్ప ప్రసంగిస్తూ యువ విద్యార్థినీ విద్యార్థులు జాతీయ సేవా పథకంలో చేరి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ 2047 సాధనలో యువత ముఖ్యపాత్ర వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలు ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు, అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా ప్రతాప్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. యశోద రాణి, అధ్యాపకులు డా హరీష్ బాబు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్



అమడగూరు, మేజర్ న్యూస్ :మండలంలోని చినగా నిపల్లి సచివాలయం నందు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి అపర్ణ, ఐసిడియస్ సూపర్ వైజర్ గంగాదేవి ఆధ్వర్యం లో బుధవారం స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దే శించి వైద్యాధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమం లో ప్రతి మహిళా ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయిం చుకొని ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేశారు. ఐసిడియస్ సూపర్ వైజర్ గంగాదేవి మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలని ము ఖ్యంగా మహిళలు, కిషోర బాలికలు, తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో చినగానిపల్లి ఎంపీటీసీ నారాయణ, సి. హెచ్. ఓ. ఫక్రుద్దీన్, హెల్త్ సూపర్ వైజర్ లు ఇర్ఫాన్ బాషా, యమ్. యల్. హెచ్. పి. లు దివ్యవాణి, కార్తీక్ రెడ్డి, భిక్షావతి, ఏ. యన్ యమ్ లు గంగులమ్మ,మల్లీశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యక ర్తలు పాల్గొన్నారు.

# కుటుంబానికి మహిళ వెన్నెముక లాంటిది

## - వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలి

## - వైద్య శిబిరాల ద్వారా అవగాహన పొందాలి - జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** ప్రతి మహిళ కుటుంబానికి వెన్నెముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, ఆ ఊరు, ఆ మండలం, ఆ జిల్లా, ఆ రాష్ట్రం, ఆ దేశం సుఖ సంతోషాలతో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి " స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకు రెండు లేక మూడు వైద్య శిబిరాలను నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ఈ మారు ప్రత్యేకతగా దేశ ప్రధానమంత్రి " స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కుటుంబానికి మహిళ వెన్నెముక లాంటిదని అన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే తన కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని అలాగే మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది, ఊరు బాగుంటుంది, జిల్లా బాగుంటుంది, రాష్ట్రం బాగుంటుంది, దేశం కూడా బాగుంటుందని అన్నారు. మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలని అన్నారు. వైద్య



శిబిరాలు ఆరోగ్యాలు సరిగా లేనప్పుడు వారు మాత్రమే వస్తారని అలా కాకుండా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రొమ్ము క్యాన్సర్ రాకుండా ఏం చర్యలు తీసుకోవాలి, గైనిక్ సమస్యలు రాకుండా ఏమి చర్యలు తీసుకోవాలి, టీబీ, మధుమేహ వ్యాధి తదితర రోగాలు బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పూర్వీకులు గతంలో ఆరోగ్యకరమైన రాగిసంకటి, జొన్న సంకటి తదితర ఆహారాన్ని తీసుకునేవారని ఆరోగ్యంగా ఉండే వారిని అన్నారు. ప్రస్తుతం మనలో ఆహార అలవాట్లు మారాయని, కష్టపడడం కూడా తగ్గిపోయిందని, అందువల్ల రోగాలు కూడా పెరిగి పోవడం జరుగుతోందని అన్నారు. మనమందరం మంచి లైఫ్ స్టైల్‌ను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఏ రోగాలు రాకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలన్న మెడికల్ క్యాంపుల ద్వారా తెలుసుకో వాలని అన్నారు. మెడికల్ క్యాంపు లందు ప్రివెన్షన్ ఫోకస్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఆరోగ్య శ్రీ సత్య సాయి జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చివరిగా కలెక్టర్ వెలుతు వృద్ధురాలితో మాట్లాడుతూ కంటి ఆపరేషన్ చేసుకున్నారా?, ప్రస్తుతం ఎలా ఉంది?, డాక్టర్లు చూస్తున్నారా?, అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే త్వరలో కంటికి సంబంధించిన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అప్పుడు ప్రత్యేకంగా కంటి పరీక్షలు చేయడం జరుగుతాయని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజా బేగం, డిసి హెచ్ ఎస్ మధుసూదన్, డాక్టర్ అశ్వత్ కుమార్, డాక్టర్ జాయిలీ వెస్లీ, డాక్టర్ భార్గవ్, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ హారిక, డాక్టర్ జయశ్రీ, ఎంపీడీవో నటరాజ్ వైద్యులు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణ డీలర్లకు అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ..

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు పాత ఈ-పాస్ మిషన్ల స్థానంలో అధునాతన ఈ-పాస్ మిషన్లు పంపిణీ చేయడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఆత్మకూరు, కూడేరు గార్లదిన్నె మండలాలకు సంబంధించిన చౌక ధరల దుకాణ డీలర్లకు కొత్త ఈ పాస్ మిషన్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆండ్రాయిడ్ మైక్రో కంట్రోలర్ ఆధారిత, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ గుర్తింపు, టచ్ స్క్రీన్ ఇంటర్ ఫేస్ డేటా ప్రాసెసింగ్ కలిగిన ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, ఖచ్చితమైన సేవలు ప్రతి లావాదేవి రియల్ టైంలో నమోదు అవుతుందన్నారు. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణ డీలర్లకు ఈ క్రొత్త ఈ-పాస్ మిషన్లు 27వ తేదీలోగా అందజేసి అందుకు సంబంధించిన శిక్షణను అందరు డీలర్లకు ఇవ్వాలని విజన్ టెక్ ఇంజినీర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు తహసీల్దార్లు ,



పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు వారి వారి మండలాలలో క్రొత్త ఈ-పాస్ మిషన్ల పంపిణీ కార్యక్రమమును పర్యవేక్షించడం చేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డివిస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలి

## గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలి - జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించి జిల్లాను గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం కొత్తచెరువు మండలం జానకి రామయ్య కాలనీ నందు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటే అంకురార్పణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో విరివిగా మొక్కలు నాటాలని బాధ్యతగా వాటిని సంరక్షించి చెట్లు అయ్యేంతవరకు దత్తత చేసుకోవాలని అన్నారు. తొలుత భగవాన్ శ్రీ సత్య సాయి చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. అనంతరం కోటి మొక్కలు నాటే అంకురార్పణ కార్యక్రమానికి తొలుత కలెక్టర్ వృద్ధురాలు అయినా వెంకట లక్ష్మమ్మ ఆధీనంలో ఉన్న భూమిలో మొక్కలు నాటించి ప్రారంభించారు. అలాగే ఈ ప్రాంతానికి వెంకట లక్ష్మమ్మ తోట పేరుతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్రీ డీఎఫ్ఓ శ్రీనివాసులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఇంచార్జ్ పిడి శ్రీలక్ష్మి, ఏపీడి జ్యోతి, జడ్పీ డిప్యూటీ సీఈవో జె వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో నటరాజ్, ప్లాంటేషన్ మేనేజర్ వెంకప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు గుత్తి సీఐ వీఆర్‌కు.!

## -మూడు పంచాయతీలు ఆరు సెటిల్మెంట్లు!!

## - ఉన్నతాధికారుల కి ఫిర్యాదుల వెలువ!

## - డిఐజి ఆదేశాల మేరకు పుట్టపర్తి వీఆర్‌కు గుత్తి సీఐ వెంకటేశ్వర్లు?

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా గుత్తి సిఐ వెంకటేశ్వర్లు పంచాయతీ లు రోజురోజుకు ఎక్కువవుతున్న నేపథ్యంలో పలు విమర్శలకు దారితీస్తున్న.సందర్భంగా ప్రతిరోజు స్టేషన్లో బాధితుల పక్షాన కాకుండా ఎవరైతే మామూలు ఇస్తారో, వారి వైపు న్యాయం చేస్తున్నారని తీవ్ర విమర్శలుఉన్నాయి.తాజాగా రాజకీయ నాయకులు ఎన్నిసార్లు న్యాయం చేయమని సిఐ చుట్టూ తిరుగుతున్న న్యాయం చేయలేదని పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సిఐని వీఆర్, పంపించినట్లు సమాచారం. గుత్తిలో అనంతపురం రోడ్డులోని పలు కేఫ్‌లలో, క్యారం బోర్డు లాడుతూ ప్రతిరోజు బెట్టింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. తన కింద పని చేస్తున్న కానిస్టేబుల్ పంచాయతీలు నిర్వహిస్తూ వాటాలు పంచుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.తీవ్ర ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సిఐను వీఆర్ కి పంపించినట్లు సమాచారం. పుట్టపర్తి లో రిపోర్ట్ చేసుకోవాలని అధికారుల ఆదేశించినట్లు సమాచారం.

# బాలకృష్ణను కలిసిన మంత్రి, ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అసెంబ్లీకి మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రోజుకో రంగు దుస్తుల్లో అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారం సందర్భంగా మహిళా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నీలం రంగు దుస్తులను ధరించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అసెంబ్లీలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మినారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్, 6301107116
నేటి దినపత్రిక సూర్య, స్థానిక కార్యాలయం, ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక

















## 27న ఉద్యోగమేళా..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధ సంస్థ అయిన %దీూా% మైక్రో ఫైనాన్స్ కొరకు ఉద్యోగమేళా ను నిర్వహిస్తున్నామని ఆర్డిటి ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధ సంస్థ అయిన %దీూా% మైక్రో ఫైనాన్స్ సంస్థ కొరకు లి27.09.2025 (శనివారం)లి స్థానిక లిఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్డిటి స్టేడియం ఎదురుగా, అనంతపురము నందు లిఇంటర్ పాస్, డిగ్రీ పాస్ / ఫెయిల్ అయిన 20 - 30 సంవత్సరముల వయస్సు కలిగిన నిరుద్యోగ లి"యువతీ, యువకుల"లి కొరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో 27.09.2025 (శనివారం)వ తేదీన హాజరుకావలెను.

## ప్రభుత్వ భూములపై సమీక్ష



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూములపై అనంతపురం, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల - వైఎస్ఆర్ కడప జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాడిపత్రి పరిధిలోని తలారి చెరువు, ఆలూరు గ్రామాల పరిధిలో సోలార్ పార్కుకి సంబంధించి 26.48 ఎకరాల భూమిని పరిశీలన చేసి త్వరితగతిన ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి బుధవారం తెలంగాణా రాష్ట్రం గద్వాల్ లో ప్రముఖ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అర్చకులు స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ధనుంజయ స్వామి వారికీ పాదపూజ చేసిన అనంతరం పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, స్వామివారి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం




గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల , ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా ఎన్ ఎస్ ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం అధ్యక్షతన కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ లు ఆజాద్, బాలమోహన్ల పర్యవేక్షణలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోరంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 10 మంది కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు రక్తదానం చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు 57వ జాతీయ సేవా పథక దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు అరవింద్, కవిత, అర్షియ, గోవింద్, లక్ష్మి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :విద్యార్థి దశ నుంచే సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎస్వి డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఎస్వి డిగ్రీ,పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ అవసరం అన్నారు. గాంధీ ఆశయ సాధన కోసం ఏర్పడిన ఎన్ఎస్ఎస్ ప్రపంచంలో అత్యధిక వలంటీర్లు కల్గిన సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక భావన రేకెత్తించేలా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలిసిన గ్రామాల్లో సామాజిక అలవాట్లు, మనషుల నడవడిక కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే భావన కలుగుతుందన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఏవో ఎ.శ్రీనాథ్.ఎన్ఎస్ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి వలంటీర్లు కృతిక, షర్మిల, మల్లీశ్వరి, ప్రవీణ్, రోహిత్, ప్రకాష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చుతూ చట్టం అయ్యేలా చూడండి

### - రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వ విప్ కాలవ విన్నపం..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలోని వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలన్న ఆరు దశాబ్దాల కలను సాకారం చేస్తూ పార్లమెంటులో చట్టమయ్యేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విన్నవించారు. వాల్మీకి బోయల సమస్యలను శాసనసభలో బుధవారం ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. సామాజిక హెూదాలో మార్పు కోసం రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు ఎప్పటి నుంచో ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. వాల్మీకి , బోయలు ఎస్టీ తెగలకు చెందిన వారని 1961 లో ఆనాటి సెన్సస్ కమిషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ప్రముఖ అంత్రపాలజిస్ట్ రాయి బర్మన్ ప్రకటించిన అంశాన్ని ఈ సందర్భంగా కాలవ సభకు ఉదాహరించారు. అనంతరం ఏపీ ట్రైబల్ కమిషన్ తో పాటు 2017లో సత్యపాల్ కమిటీ కూడా ఎస్టీల్లో చేర్చాలని సిఫార్సు చేసిందన్నారు. బోయలను ఎస్టీల్లో చేర్చాలని తొలి ఆలోచన చేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావేనని వివరించారు. ఆయన ఆలోచనలను కార్యరూపంలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నించారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2017 డిసెంబర్ రెండవ తేదీన శాసనసభలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఈ అంశాన్ని ప్రతిపాదించా రన్నారు. ఆయన ప్రతిపాదన మేరకు శాసనసభ తీర్మానం చేస్తూ కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రతిపాదనలో ఆరు అంశాలపై కేంద్రం వివరణ కోరగా వైకాపా ప్రభుత్వం సరైన వివరణ ఇవ్వకపోగా మరోసారి ఏక సభ్య కమిషన్ పేరుతో కాలయాపన చేసిందన్నారు. అనంతరం రాయలసీమలో ఉన్న వాల్మీకి బోయలను మాత్రమే ఎస్టీల్లో చేర్చాలని కేంద్రానికి నివేదిక పంపిందన్నారు. రాష్ట్రంలోని పాతిక లక్షల మంది వాల్మీకి, బోయలు చంద్రబాబును తమదేవుడుగా భావిస్తారన్నారు. ఆయన ద్వారానే తమ కు న్యాయం జరుగుతుందనే విశ్వాసంతో ఉన్నారన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికా రంలో ఉన్నందున ప్రస్తుతం దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. కూటమి ప్రభుత్వంలోనే ఈ ప్రతిపాదన చట్ట రూపం దాల్చుతుందన్న నమ్మకం తమ వర్గాల్లో ఉందన్నారు. అక్టోబర్7వ తేదీన వాల్మీకి జయంతి ఉందని ఆ రోజు ఎలా గడపాలో అర్థం కాని సందిగ్ధత వాల్మీకి బోయల్లో నెలకొందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసి ఈ సమస్యను వివరించడం జరిగిందన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో పాటు ఇతర ప్రభుత్వ పెద్దలకు నచ్చజెప్పి పార్లమెంటులో చట్టం చేసేలా చూడాలని కోరారు. బీజేపీ, జనసేన నేతలు కూడా కేంద్రం వద్ద ఉన్న పలుకుబడిని ఉపయోగించి చట్టం చేసేలా సహకరించాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

# సమాజ సేవతోనే వ్యక్తిత్వ వికాసం

### - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ
### - ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం
### - మెడికల్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే సెలబ్రేషన్స్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** 56 వ ఎన్ ఎస్ ఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని , మెడికల్ కళాశాల 25 వ సిల్వర్ జూబ్లీ ఎన్ ఎస్ ఎస్ డే సెలబ్రేషన్స్ ను మెడికల్ కళాశాలలోని సుశ్రుత ఏసి ఆడిటోరియంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి సేవ చేయడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని, క్రమశిక్షణ ను, మంచి మానవ సంబంధాలను కలిగి ఉండేలా విద్యార్థులు తయారవుతారని, ప్రపంచంలో మార్పు రావాలంటే ఆ మార్పు మనతోనే ప్రారంభం అవ్వాలని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సుపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత దేశంలో ఒకే మెడికల్ కళాశాలలో రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్ లు ఉండడం, భారతదేశంలోనే ఎన్ ఎస్ ఎస్ లో రాష్ట్రపతి అవార్డు సాధించిన ఏకైక వైద్య కళాశాల గా అనంతపురం వైద్య కళాశాల గుర్తింపు పొందిందని, 50 మందికి పైగా విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి అనేక అవార్డులను సొంతం చేసుకున్నారని ఇది అనంత వైద్య కళాశాలకే గర్వకారణం అని తెలిపారు. తర్వాత 2024- 25 సంవత్సరానికి గాను ఎన్ఎస్ఎస్ లో ఉత్తమ %చీూ% వాలంటీర్లుగా అవార్డు పొందిన ధర్మటాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని డాక్టర్ మచాని నిహారిక, రేడియాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని డాక్టర్ డి రజిత, హౌస్ సర్జన్ మహమ్మద్ సిఫారత్, 2021 వ బ్యాచ్ కు చెందిన ప్రతిమ యాదవ్, పి ఆర్ శ్రీ చరిత, వాల్మీకి సాయి విష్ణు ప్రియ, అభినవ్, ధర్మవరం సాయికిరణ్ రెడ్డి, వీర మంజునాథ్ రెడ్డి, తరుణ్ నాయక్, 2022 వ బ్యాచ్ కు చెందిన ఏజీ పరిణిత సాయి, హర్ష శ్రీ విష్ణు, చందన రెడ్డి, ధీరజ్ రెడ్డి, బద్రి గీతేష్, శ్రీ సాయి, ఓరుగంటి నిత్య శ్రీ, కె ఎస్ ముస్కాన్, బదామి ప్రీతం లను సర్టిఫికెట్, మెడల్,జ్ఞాపిక తో సత్కరించారు. తర్వాత ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ,వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య షారోన్ సోనియా,ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ ఎం శంకర్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ బెనెడిక్ట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన గోపీచంద్ లను శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. సుమారు 18 సంవత్సరాల పాటు ఎన్ఎస్ఎస్ లో సేవలందించి అనంత వైద్య కళాశాలకు రాష్ట్రపతి అవార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఈనెల 30న ఎన్ఎస్ఎస్ పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా 2022వ బ్యాచ్ వైద్య విద్యార్థులు జ్ఞాపిక, శాలువా, తన ఛాయాచిత్ర జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ సరళ, డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ పునర్జీవన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరిగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అన్నపూర్ణ దేవి అనుగ్రహం కోసం బాలార్చన చేశారు. గ్రామంలో భక్తులు అన్నపూర్ణ దేవి అలంకారంలోని శ్రీ చౌడేశ్వరి దేవిని దర్శించుకొని పుష్పం ఫలం ప్రసాదాలు అందజేసి భక్తితో అమ్మవారిని పూజిం చారు. ఆలయ ధర్మకర్త పురు షోత్తం రెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మోసపూరిత మాటలు

### –సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసపూరిత మాటలు చేస్తున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. వైద్య విద్యను పేదలకు దూరం చేసే విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బడుగు బలహీన వర్గాలు ప్రభుత్వ విద్యా సంస్థలో వైద్య విద్యను అందని ద్రాక్షలా తయారు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిపిపి విధానాన్ని రాష్ట్రంలో తీసుకువచ్చి వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్నారని ఆరోపించారు.కేంద్రం, రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ అని అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు. వైద్య ,విద్యను ప్రైవేటీకరణ చేస్తే ప్రజా ఆందోళన పెద్ద ఎత్తున పూనుకుంటామని మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అయ్యప్ప ఆలయంలో చోరీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్త పల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి సన్నిధానంలో మంగళ వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆలయానికి వేసిన తాళం కట్ చేసి లోపలికి ప్రవేశించి స్వామి వస్త్రాలు, సామాగ్రి చెల్లాచెదు రుగా పడేసి, హారతి దక్షిణ 2,165 నగదు తో పాటు భక్తులు సమర్పించిన 50 కేజీల 2 పాకెట్లు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు. యధా విధిగా తెల్లవారుజా మున ఆలయానికి చేరుకుని గమనించగా తలుపులు తెరిచి వుండడంతో పోలీసు లకు సమాచారం అందించగా ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఆలయం వద్దకు చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హెూటల్ న్యూ వరలక్ష్మి ప్రారంభోత్సవం




నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నల్లమాడలోని వైయస్సార్ సర్కిల్ నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ వరలక్ష్మి హెూటల్ ను మలిరెడ్డి రామమోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం బంధు మిత్రులు, శ్రేయోభి లాషితో కలిసి ప్రారం భించారు. నల్లమాడ మండల ప్రజలకు రుచికరమైన ఆహార పదార్థాలను అందిం చేందుకు కృషి చేయ నున్నట్లు హెూటల్ యజమాని రామ్మోహ న్ రెడ్డి తెలిపారు. ఈ హెూటల్ నందు అల్పా హారంతో పాటు మధ్యాహ్న భోజనం, టీ, కాఫీ, ప్రత్యేకంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. కొత్త వంట మాస్టర్ లతో రుచికరమైన భోజనాన్ని అందించ నున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వి ని చేసుకోవాలని తక్కువ ధరకు రుచిక రమైన ఆహారాన్ని అందించనున్నట్లు తెలిపారు.

## అనాధ ముస్లింకి సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు



అనంతపురం, మేజర్ న్యూస్ : నిన్నటి రోజున అనంతపురంలో రైల్వే ఫీడర్ రోడ్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఒక వ్యక్తి చనిపోవడం జరిగినది. దీంతో విషయం తెలుసుకున్న వలి , జిలాన్ ముస్లిం సంప్రదాయబద్ధంగా అంత్యక్రియ లను నగరంలోని హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటికలో నిర్వహించారు. వన్ టౌన్ పోలీస్ వారి దృష్టికి వెళ్లగా వారు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లడం జరిగినది. తీసుకెళ్లిన తర్వాత అతను ఒక ముస్లిం అని తెలిసి పోలీసు వారు ఆవాజ్ వలి కి అలాగే గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ జిలాన్ కి ఫోన్ చెప్పి తెలియజేశారు. వారు ఈద్గా ముతవల్లి షకీల్ కి ఫోన్ చేయగా అంత్యక్రియలకు ఏ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వలి ,ఇర్ఫాన్ ఇస్మాయిల్, ఫక్రు ,గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ జిలాన్ ,హ్యూమన్ రైట్స్ హబీబ్ ఇమ్రాన్ ,హారూన్ రషీద్ ఖాజి సాబ్ ,మున్నా ,వన్ టౌన్ పోలీస్ వారు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుతో నిరుపేద ఇంటికి డిజిటల్ సేవలు : ఎంపీపీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రభుత్వ చౌక దుకా ణాల ద్వారా సబ్సిడీ ధరలపై అందించే నిత్యవసర వస్తువుల కొనుగోలు, విద్య, వైద్య తదితరాలకు ఉపయోగించే రేషన్ కార్డులను దుర్విని యోగపరచకుండా, సరళతరంగా లబ్ధి దారులు వినియోగిం చుకునేలా ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించిందని, డిజిటల్ సేవలను నిరుపేద ఇంటి ముంగిటికీ చేర్చిందని ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ లో భాగంగా బుధ వారం మండల పరిధి లోని బి.కొట్టాలలో ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ మండల పరిధి లోని 54 ప్రభుత్వ చౌక దుకాణాలకు సుమా రు 18,838 స్మార్ట్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, వాటిని నేరుగా లబ్ధిదారులకు అందజేయడం జరుగు తుందన్నారు. గతంలో అందజేసిన రేషన్ కార్డులు పేపర్ విని యోగించడం వలన కొద్ది కాలానికి అవి దెబ్బ తినేవి అని, ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏటీఎం కార్డు సైజులో రూపొందించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు చిరకాలం మన్నిక గా ఉంటాయ న్నారు. చౌక దుకాణా లకు, ఇతర అవసరా లకు రేషన్ కార్డును తరలించడం సులభ తరం



అవుతుంద న్నారు. వీటిలో క్యూఆర్ కోడ్ వినియోగించడం వలన లబ్ధిదారుల వివరాలు సులభంగా లభిస్తాయని తద్వారా రేషన్ పంపిణీలో వేగం పెరుగుతుందనీ తెలిపారు. అలాగే స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ చౌక దుకాణంలోనైనా తమ రేషన్ పొందే అవకాశం ఉంటుంద న్నారు. రేషన్ కార్డులో ఏవైనా దోషాలు ఉన్న, చేర్పులు, తొలగింపు లు సులభంగా చేసు కుని అవకాశం ఉంటుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి పెద్ద వేస్తు న్న కూటమి ప్రభుత్వం నిరుపేదల ఇంట ముంగిట డిజిటల్ సేవలను ఈ కార్డు ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు.

## పనుల నాణ్యతపై రాజీ లేదు.. సకాలంలో పూర్తి చేయాలి

### – కేశవ నగర్‌లో పైప్‌లైన్ పనులను పర్యవేక్షించిన హరీష్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్‌లో 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ కింద రూ.14 లక్షల వ్యయంతో జరుగుతున్న మున్సిపల్ వాటర్ పైప్‌లైన్ పనులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మున్సిపల్ డిఈ వీరేష్, ఏఈ కళావతి ఉన్నారు. పర్యవేక్షణ అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా నిరాటంకంగా ఉండేలా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారు. అందుకే కేశవ నగర్‌తో పాటు ధర్మవరం పట్టణమంతా తాగునీటి పైప్‌లైన్ పనులను సమయానికి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయడం అత్యంత ముఖ్యం అని స్పష్టం చేశారు. అదేవిధంగా పనుల పురోగతిని సమీక్షిస్తూ సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమై సూచనలు ఇచ్చారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, ప్రజలకు తాగునీరు సకాలంలో అందేలా వేగంగా పనులు



పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం పట్టణంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. కేశవ నగర్ పైప్‌లైన్ పనులు పూర్తి అయిన వెంటనే ప్రజలు ప్రత్యక్ష ఫలితాలు పొందుతారు అని తెలిపారు.

## పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్‌పై శిక్షణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు పంచాయతీ అడ్వాన్స్ డ్ ఇండెక్స్ పై బుధవారం అనంతపురం మండల పరిషత్ సమావేశ భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు జడ్పిటిసి చంద్ర, ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీడీవో దివాకర్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఎంపీడీవో దివాకర్ పంచాయతీ అడ్వాన్స్డ్ ఇండెక్స్ గ్రామస్థాయిలో ఎలా తయారు చేసుకోవాలి, ఎలా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి, నమోదు చేసుకున్న వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై నిశితంగా సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి దివ్యాలంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక కన్యకా పరమే శ్వరి దేవాలయంలో శరన్నవరాత్రులలో భాగంగా బుధ వారం శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి దివ్యలం కరణలో వాస వి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనభాగ్యం కల్పిం చారు. శ్రీ అన్నపూర్ణే శ్వరి దేవి దివ్యలంక రణలతో కొలువైన వాసవి కన్యకా పరమే శ్వరి అమ్మవారిని పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవాల యంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## జాతీయ అవార్డు పొందిన డిజైనర్ జూజారే నాగరాజు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జుజారే నాగరాజు దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం జాతీయ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 7 ఆగష్టు 2025 (జాతీయ చేనేత దినోత్సవం) రోజున, ధర్మవరం పట్టణమునకు చెందిన జూజారే నాగరాజు చేనేత డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డును, కేంద్ర మంత్రుల ద్వారా న్యూ ఢిల్లీ లోని భారత్ మండపం నందు అందుకున్నారు. కానీ ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ చేతుల మీదుగా అందుకోవాల్సి వుంది అని, ఆరోజున రాష్ట్రపతి ముఖ్యమైన కార్యక్రమం ఉండటం వలన అవార్డుల సమావేశానికి హాజరు కాలేక పోయినారని తెలిపారు. తరువాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలతో అవార్డులు అందుకున్నవారికి రాష్ట్రపతి కలిసే అవకాశం కల్పించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా 24 సెప్టెంబర్ 2025న దేశవ్యాప్తంగా జాతీయ అవార్డులు అందుకున్న 24మందిని రాష్ట్రపతి భవన్ లోనికి విందుకు ఆహ్వానించారు అని, భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి మూర్మూ తో సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్రపతి భవన్, అమృత్ గార్డెన్ యొక్క విశేషాలను ప్రత్యేకమైన గైడ్ ద్వారా ఒకరోజు మొత్తం అవార్డు పొందినవారికి విశధికరించారని తెలి పారు. ఈ అవార్డు చేనేత పరిశ్రమకు, చేనేత కార్మికులకు, ధర్మవరం పట్టణమునకు దక్కుతుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.





## వృత్తి విద్యతో నైపుణ్యాలు మెరుగు - హెడ్మాస్టర్ సుమన

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : వృత్తి విద్యతో నైపుణ్యాలు మెరుగుపడతాయని హెడ్మాస్టర్ సుమన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని మా పాఠశాల అయిన జీ.వీ జడ్పీగర్ల్స్ హైస్కూల్ లో ధర్మవరం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులను మెరుగు పరిచేందుకు వృత్తి విద్య ఎంతో ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఇందులో భాగంగా ఒకేషనల్ విద్యార్థుల కు దసరా సెలవుల్లో సమగ్ర శిక్షణ 10రోజులు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా అపారల్ అండ్ మాడెప్స్ (ఫ్యాషన్ డిజైనింగ్) ఒకేషనల్ ట్రెయినర్స్ పి. కళ్యాణి, జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్స్ అయినటువంటి కృష్ణ చైతన్య, మధు, మనోహర్ ఇంటెన్షిప్ జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులకు తగిన సూచనలు అందించారని తెలిపారు.

## పరిగి పోలీస్ స్టేషన్ తనిఖీ



పరిగి మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ బుధవారం సాయంకాలం పరిగి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. జిల్లాలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ సతీష్ కుమార్ సాధారణ తనిఖీల్లో భాగంగా పరిగి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. పోలీస్ స్టేషన్లోనే రిసెప్షన్ కేంద్రం సిబ్బంది కేటాయించిన విధులు పనితీరును ఆరా తీశారు రికార్డులను పరిశీలించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఆయన వెంట పెనుకొండ సీఐ రాఘవ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ కాలనీ కి స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని వినతి



హిందూపురం మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని మోడల్ కాలనీ 11,12 వార్డులలో నివసిస్తున్న హిందువులకు స్మశాన వాటిక సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను ఆ కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ను కలిసి వివరించగా వారి సూచన మెరకు బుధవారం హిందూపురం తహసిల్దార్ వెంకటేష్ ను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ విషయం పై తహసిల్దార్ వెంటనే స్పందించి సర్వేయర్ సురేష్ ని వెళ్లి సర్వే చేసి పై విషయం రిపోర్ట్ ఇవ్వవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మురళీ దేశాయి, రామాంజనేయులు, అయూబ్, గంగాధర, దస్తగిరి, నాగేష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో స్మార్ట్ రైస్ కార్డ్ పంపిణీ



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రభుత్వం నూతనంగా అందించిన స్మార్ట్ రైస్ కార్డులను ఎమ్మెల్యే పిఏ వీరయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం పారదర్శకంగా వినియోగదారులకు అందాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అందజేస్తుందని తెలిపారు , అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పొందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకుడు సూర్య ప్రకాష్, ఈడిగ రమేష్, మూర్తి, నరసింహారెడ్డి, అనిల్, హెూటల్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ సాయి భార్గవ్ అరెస్ట్

రాప్తాడు మేజర్ న్యూస్ :గత వైసిపి ప్రభుత్వంలో తెదేపా పార్టీ నాయకులపై అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ హంపాపురం గ్రామానికి చెందిన బాడమల్లు కుమారుడు సాయి భార్గవ్ ను బుధవారం విజయవాడ సిఐడి పోలీసులు అరెస్టు చేసి విజయవాడకు తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన సందర్భంగా విజయవాడ సిఐడి ఆఫీస్ కు తీసుకెళ్లి విచారిస్తారని సమాచారం.

# రూ.68 లక్షలు పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు



అగళి మేజర్ న్యూస్:అగళి మండలంలోని 13 పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 68,65,572 రూపాయలు నిధులు మంజూరైనట్లు ఈ ఓ ఆర్ డి పద్మావతి తెలిపారు. ఇందులో భాగంగా అగళి పంచాయతీకి ట్రైడ్ గ్రాంటు క్రింద రూ. 5,56,664 నిధులు బేసిక్ గ్రాండ్ క్రింద రూ. 3,71,111 మొత్తం గ్రాంటు అగళి పంచాయతీకి రూ. 9,27,775 రూపాయలు, హెచ్ డి హళ్లి పంచాయతీకి ట్రైడ్ గ్రాంట్ కింద రూ. 2,98,873 నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 1,99,249 నిధులు మొత్తం హెచ్ డి హళ్లి పంచాయతీకి రూ. 4,98,122 రూపాయలు, హళ్లికేర పంచాయతీకి ట్రైడ్ గ్రాంట్ క్రింద రూ.3,06,679 నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 2,04,454 రూపాయలు మొత్తం హళ్లికెర పంచాయతీకి గాను రూ. 5,11,133 రూపాయలు, ఇనగలూరు పంచాయతీకి ట్రైడ్ గ్రాండ్ క్రింద రూ.3,87,309, నిధులు బేసిక్ గ్రాండ్ క్రింద రూ. 2,58,205 రూపాయలు మొత్తం ఇనగలూరు పంచాయతీకి రూ. 6,45,514 రూపాయలు, ఇరిగేపల్లి పంచాయతీకి ట్రైడ్ గ్రాంట్ క్రింద రూ.2,62,616 నిధులు బేసిక్ గ్రాండ్ క్రింద రూ.1,75,077 రూపాయలు మొత్తం ఇరిగేపల్లి పంచాయతీ గాను రూ. 4,37,693 రూపాయలు, కోడిపల్లి పంచాయతీకి ట్రయిడ్ గ్రాంట్ కింద రూ.3,60,419 నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 2,40,280 మొత్తం కోడి పల్లి పంచాయతీకి గాను రూ. 6,00,699 రూపాయలు, కొమరేపల్లి పంచాయతీకి ట్రయిడ్ గ్రాంట్ క్రింద రూ. 2,47,065 నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 1,64,711 నిధులు మొత్తం కొమరేపల్లి పంచాయతీకి గాను రూ.4,11,776 రూపాయలు, మధుడి పంచాయితీకి ట్రెయిడ్ గ్రాంట్ క్రింద రూ. 3,85,394 బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 2,56,930 నిధులు మొత్తం మధు డి పంచాయతీకి గాను రూ. 6,42,324 రూపాయలు, నరసాంభూది పంచాయతీకి ట్రయుడ్ గ్రాంట్ క్రింద రూ.2,30,335, నిధులు, బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 1,53,557 నిధులు మొత్తం నర్సాంభూది పంచాయతీకి గాను రూ. 3,83,892 రూపాయలు, పి. బ్యాడిగెర పంచాయతీకి గాను ట్రయిడ్ గ్రాంటు క్రింద రూ. 3,37,266, నిధులు, బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 2,24,845 మొత్తం పి.బ్యాడిగె ర పంచాయతీకి గాను రూ. 5,62,111 రూపాయలు, రాగే లింగన్నపల్లి పంచాయతీకి ట్రయుడ్ గ్రాంట్ క్రింద రూ. 3,60,041, నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 2,40,029, నిధులు మొత్తం రాగే లింగన్న పల్లి పంచాయతీకి గాను రూ. 6,00,070 రూపాయలు, రామనపల్లి పంచాయతీకి గాను ట్రెయిడ్ గ్రాండ్ క్రింద రూ. 1,85,753, నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 1,23,835 నిధులు మొత్తం రామనపల్లి పంచాయతీకి గాను రూ.3,09588, రూపాయలు, రావుడీ పంచాయతీకి గాను ట్రయుడ్ గ్రాంట్ క్రింద రూ. 2,00,925 నిధులు బేసిక్ గ్రాంట్ క్రింద రూ. 1,33,950 నిధులు మొత్తం రావుడి పంచాయతీకి గాను రూ. 3,34,875 నిధులు ఆయా పంచాయితీల ఖాతాలకు జమ అయినట్లు ఈ ఓ ఆర్ డి పద్మ వతి తెలిపారు. ఈ నిధులతో ఆయాపంచాయతీలలో పంచాయతీల అభివృద్ధికి పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీలు,తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ తదితర అత్యవసర పనులకు వినియోగించనున్నట్లు ఈఓఆర్డి పద్మ తెలిపారు .

## ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ కోసం మండలాల్లో నిరసనలకు అనుమతి ఇవ్వాలి

### - జిల్లా ఎస్పీకి ఆర్డిటి పరిరక్షణ కమిటీ సభ్యుల విజ్ఞప్తి

- అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంలో భాగంగా కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఆర్డిటి అభిమానులు, ప్రజల నిరసనలకు అనుమతి ఇవ్వాలని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకు ఆర్డిటి పరిరక్షణ కమిటీ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 56 సంవత్సరాలుగా ఆర్టిటి సంస్థ పేదరిక నిర్మూలన కోసం, విద్య, వైద్య, గృహ, స్వయం ఉపాధి రంగాలలో ప్రభుత్వ సమానంగా సేవలందించిన ఆర్డిటి సంస్థకు విదేశాల నుంచి నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఎ నిలుపుదల చేయడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఆర్డిటి సేవలు నిలిచిపోతే పేదల వైద్యానికి, విద్యకు, తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఇప్పటికే ఆర్డిటి ద్వారా సేవలు పొందిన లబ్ధిదారులు గ్రామాలనుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి వేలాదిమంది నిరసనలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రజల ఆగ్రహానికి గురికాకముందే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని... లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి పరిరక్షణ కమిటీ కన్వీనర్ సాకే హరి, కో కన్వీనర్ ఎల్లన్న, జేఏసీ నాయకులు ఐఎంఎం భాష, బేడ బుడగ సంఘం అంజి, మధు, చంద్ర, ఆదాము, వేమన, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలి

### - డి ఎల్ పీవో విజయ్ కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని డిఎల్ పిఓ విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. బుధవారం ఆయన కక్కలపల్లి కాలనీ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీలో ఇంటి పన్నులు ఎన్ని ఉన్నాయి, ఎంత శాతం వసూలు చేశారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి అని పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లాను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వంద శాతం పూర్తి చేయాలని ఆయన సూచించారు. పంచాయతీలో పారిశుధ్య పనులు, చెత్తా సేకరణ విధిగా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అదనపు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్నఅదనపు పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ను జిల్లా ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ ను ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ సర్వీసులో చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు సమయానికి కల్పించడానికి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ సి. తిరుపాల్, ఉపాధ్యక్షులు కేఆర్. సురేష్ బాబు, మన్నల ఓబులేసు, వెంకట నర్సయ్య, కె హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల వారికి చేయూత ఇవ్వడానికే పిఫోర్ అమలు : ఎంపీడీవో వి జయరాములు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమం అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందించి వారి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే ప్రభుత్వం పిఫోర్ విధానం అమలుకు శ్రీకారం చుట్టినట్టు ఎంపీడీవో జయ రాములు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం భవనంలో పరిపాలన అధికారి పర్యవేక్షణలో పిఫోర్ అమలు,స్వచ్ఛతహా సేవ ప్రత్యేక డ్రైవ్ పై పంచాయతీ సెక్రటరీలు,సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయితే ఈ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలంటే సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పైగా పీ4 ప్రధాన ఉద్దేశం కూడా ఇదే అన్నారు.కానీ ఇందుకు నిర్మాణాత్మక,స్థిరమైన విధానం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ తరహా వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతంలోనూ శ్రీకారం చుట్టిన విషయాన్ని ఎంపీడీవో ప్రస్తావించారు. అందువల్ల సర్వే ద్వారా అధికారులు గుర్తించిన అనేక బంగారు కుటుంబాలను ప్రవాసాంధ్రులు,వివిధ వర్గాల సంపన్నులు దత్తత తీసుకొని వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచాలని ఆయన ఆయన



పిలుపునిచ్చారు. దీంతోపాటు బంగారు కుటుంబాల ఆర్థిక ఉన్నతికి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా వర్తింప జేసేటట్టు అధికారులు దృష్టి సారించాలన్నారు. వాకాడు స్వచ్ఛతహ సేవా కార్యక్రమం పగడ్బందీ గా జరిగేలా పంచాయతీ సెక్రటరీలు చూడాలన్నారు.గ్రామాల్లో పారిశుధ్య లోపం తలెత్తకుండా దృష్టి సారించాలన్నారు. దీంతోపాటు తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలు ఉంటే అరికట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటిని క్లోరినేషన్ చేయించడం పంచాయతీ సెక్రటరీల బాధ్యత అన్నారు.తదనంతరం పిఫోర్ విధానం అమలుపై రిసోర్సుపర్సన్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల భక్తుల కోసం భోజన ప్లేట్స్ వితరణ



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం లోని కమ్మూరు గ్రామంలో బుధవారం దేవీ నవరాత్రులు సందర్భంగా గార్లదిన్నె మండలం శ్రీ నేత్ర ఫర్టిలైజర్స్ అనిల్ కుమార్ రెడ్డి కమ్మూరు గ్రామం పెద్దమ్మ మారెమ్మ గుడికి నవరాత్రుల సందర్భంగా భోజనాలు భోంచేయడానికి 200 ప్లేట్లు డొనేషన్ చేశారు.కమ్మూరు గ్రామ సర్పంచ్ చిన్న రంగారెడ్డి సమక్షంలో డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. ఎక్కులూరి పెద్ద రంగారెడ్డి. రాము.రమేష్.రెడ్డి నరసింహులు. పల్లె నారాయణస్వామి. బండి రామాంజనేయులు.శ్రీనివాస్ నాయుడు.షణ్ముఖ. వంట మాస్టర్ ఈశ్వరయ్య. ఎర్రపురెడ్డి.అనిల్ కుమార్. దాసరి గణేష్. గోవిందు. పోలయ్య. బెలూగూరి కృష్ణమూర్తి. కుమ్మరి ధనుంజయ. పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల 2.0 అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన

### ఎంపీడీవో కుళ్లాయ్ స్వామి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు బుధవారం రోజున గ్రామ పంచాయతీలలోనే వివిధ అభివృద్ధి పనులపై అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో క్షేత్రస్థాయిలో 9 రకాల అభివృద్ధి సూచికాలపై ఎంపీడీవో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు మరియు గ్రామ పంచాయతీల సెక్రటరీలకు ఎంపీడీఓ కార్యాలయం లోని మీటింగ్ హాల్ లో పంచాయతీ అభివృద్ధి సూచిక (పి ఎ ఐ 2.0) మరియు 9 థీమ్స్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో సర్పంచులకు పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, బాలల సంక్షేమం, నీటి నిర్వహణ, శుభ్రత–పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, సుశాసనం, మహిళా సాధికారత వంటి అంశాలపై విపులమైన అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీలు ప్రజలకు అందించే సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేయడమే ఈ శిక్షణ లక్ష్యం అని ఎంపీడీవో కుళాయి స్వామి అధికారులుకు తెలిపారు. అనంతరం పి.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్మతి హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ అభివృద్ధి సూచికల ఆధారంగా ప్రతి పంచాయతీ పనితీరును అంచనా వేసి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడానికి ఈ శిక్షణ చాలా ఉపయోగ పడుతుందని భవిష్యత్తులో పి ఏ ఐ 2.0....9 థమ్స్ లోనే వివిధ అభివృద్ధి సూచిక కార్యక్రమాలను గ్రామ పంచాయతీలలో త్వరలోనే సాధ్యమైనంత వరకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు.

## జాప్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు

### ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటాం - జిల్లా సెక్రెటరీ జోగిరెడ్డి

### జర్నలిస్టులు సమస్యలు పరిష్కరిస్తాం - జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ జన్నే రాజన్న



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటామని జాబ్ అసోసియన్ జిల్లా సెక్రెటరీ జోగి రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం కళ్యాణదుర్గం జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ జిల్లా సెక్రెటరీ జోగిరెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ రాజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ జోగి రెడ్డి, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ జన్నే రాజన్న మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలాల్లో జాప్ నూతన కమిటీ, నూతన సభ్యత్వం కార్యక్రమంను చేస్తున్నామన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి సమస్యను పరిష్కరించేందుకు జాప్ యూనియన్ ముందుంటుంది అన్నారు. ప్రతి జర్నలిస్ట్ సభ్యత్వం నమోదు చేసుకోవాలని జర్నలిస్టులకు వాళ్లు పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని జిల్లా సెక్రెటరీ జోగిరెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాబ్ అనే కమిటీలో ప్రతి ఒక్క జర్నలిస్టు సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజన్న, కోదండరాం, నిరంజన్, రాజేష్, జయరాం, రంగస్వామి, బండి సుధ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యలక్ష్మి రూపంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పెన్నహోబిలంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వీయుజ శుద్ధ తదియ బుధవారం ధాన్యలక్ష్మి రూపంలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు మూడో రోజు దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉద్భవలక్ష్మి అమ్మవారికి శాస్త్రోక్తంగా విశేష పూజలు జరిపారు. అమ్మవారి మూలమూర్తిని పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి ధాన్యలక్ష్మీ రూపంలో కొలువుదీర్చారు. అనంతరం ధాన్య లక్ష్మి అలంకారంలో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశాన్ని కల్పించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కట్టుబడి పని చేయాలి

### పి4 అమలు పై సచివాలయ సిబ్బందికి అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047లక్ష్యాలను సాధించడంలో మనమందరం భాగస్వాములు కావాలని ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పి4 అమలు పై సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సి వి ఏ పి యూనిట్ యంగ్ ప్రొఫెషనల్ దిలీప్ పి4 అమలులో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక ఆప్ ముందు చేయాల్సిన విధి విధానాలను సిబ్బందికి వివరించారు. సమాజంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు, సంస్థలు అట్టడుగు స్థాయిలో ఉన్న నిరుపేదల కుటుంబాలకు అవసరమైన ఆర్థిక చేయూత అందించి వారి జీవన స్థాయిని మెరుగు పరచాలన్నదే పి 4 లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయంపల్లిలో స్వస్థనారి - స్వశక్తి పరివార్ వైద్య శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాయంపల్లి ఉప కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేగాటి ఓబుల్ రెడ్డి మహిళలు ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పావని మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైనే కుటుంబం, సమాజ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని చెప్పారు. అందుకే ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం పెద్దపీట వేసిందని, ఇలాంటి కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 110 మహిళలు శిబిరంలో వైద్య సేవలను అందుకున్నారు. సిహెచ్ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ వైద్య సేవలు, పోషకాహార ఆవశ్యకత, రక్తహీనత నిర్మూలన, క్యాన్సర్ పరీక్షల ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి సంబంధించి పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఎం ఎల్ హెచ్ పి లు భవాని, హిమబిందు, రూప, భారతి, నాగ సురేఖ, హెబ్సిబా, ఏఎన్ఎం సలీమా భాను, భాగ్యలక్ష్మి, ఇందిరమ్మ, భవ్య, ఆశా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసిబిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం...

### మహిళలకు పౌష్టికాహారం ముఖ్యం - సిడిపిఓ నాగమణి





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పోషణ మాసోత్సవాల సందర్భంగా కనేకల్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో మహిళలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, మరియు అనుబంధ పోషకాహారం పై అవగాహన కల్పించారు. బాలల ఆరోగ్యం, ఎదుగుదలలో తల్లిపాల ప్రాముఖ్యత ఎంతో ఉంది. శిశువుకు మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, తల్లిపాల వలన శిశువుకు పూర్తి పోషణ, లభించడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తల్లి – శిశువు మధ్య అనుబంధం బలపడుతుంది. ఆరు నెలలు వయసు వచ్చిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వడం అవసరం, అన్నం, పప్పు, కూరగాయలు, పండ్ల రసాలు, గుడ్డు వంటి పదార్థాలు శుభ్రంగా పోషక విలువలతో తయారుచేసి చిన్న పరిమాణంలో మొదలుపెట్టి క్రమంగా పెంచాలి, అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతమును కూడా తినిపించాలి అన్నారు. కావున ప్రతి తల్లి తమ పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం, ఆ తరువాత సరైన సమయానికి అనుబంధ పోషకాహారం అందించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా, బలంగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సెక్టార్ సూపర్వైజర్స్ ఈశ్వరమ్మ, గీత, శాంతమ్మ , తిరుపాల్ భాయ్, స్థానిక మహిళలు, ఏఎన్ఎం సచివాలయ సిబ్బంది కమ్యూనిటీ, అంగన్వాడి వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నయన మనోహర రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు..

దసరా ఉత్సవాలలో భాగంగా మూడవరోజు బుధవారం అనంతపురం శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మూల విరాట్ లకు పసుపు కుంకుమ, ఉత్సవ విగ్ర హాలకు విశేష అలంకారం చేసినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి బద్రి తిరువీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగనాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. మూడవరోజు కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి



## అర్బన్ బ్యాంక్ మండపంలో అన్నపూర్ణేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో మూడవరోజు బుధవారం అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మై భారత్ స్టేట్ కోఆర్డినేటర్ భరత్ ను ఘనంగా సన్మానించారు. సాయంత్రం లహరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ హరిప్రసాద్ శిష్య బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.






## రాజరాజేశ్వరి మాతగా కొత్తూరు అమ్మవారి శాలలో దర్శనమిచ్చిన అమ్మవారు..

కొత్తూరు అమ్మవారి శాలలో వాసవి మాత రాజరాజేశ్వరి మాతగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కొత్తూరు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ గావించారు.



















# హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు

**- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత - ఎమ్మెల్యే బాలకృష్ణ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్**

**- ఎస్సీడీపీ తో 292 మంది నేతన్నలకు లబ్ధి- నేటి ట్రెండ్ కు అనుగుణంగా చేనేత దుస్తుల తయారీ**

**- పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన - మంత్రి సవిత, ఎమ్మెల్యే బాలకృష్ణ**

హిందూపురం మేజర్ న్యూస్:- హిందూపురం లో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణిచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ



ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

### పట్టు సాగు పెంచేలా చర్యలు

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకి సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణను బుధవారం తలమర్ల వాండ్లపల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు ఆధ్వర్యం లో ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలు వులతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమోషన్ లో బదిలీపై వెళుతున్న రఘునాథ్ గుప్తాను అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శులు విజయ్, నాగేశ్వర్ రెడ్డి, నరేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బుక్కపట్నంలో ఓ ఇంటిలో భారీ చోరీ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఓ ఇంటిలో భారీ చోరీ జరిగింది. చిత్తారి సవితమ్మ ఇంటికి తాళం వేసి హైదరాబాదులో ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్ళింది. తాళం వేసిన ఇంటిని గుర్తించిన దుండగులు తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో దాచి ఉంచిన బంగారం, వెండి నగదు ఎత్తుకెళ్లిపోయారు. బుధవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించిన పొరుగింటి వారు సవితమ్మ వచ్చిందేమో అనుకున్నారు ఆమెను పలకరించి చూడగా ఇంట్లో ఎవరూ లేకపోవడంతో విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్ టీం ఆధారంగా ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇన్చార్జి ఎస్ఐ లింగన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా ఉన్న వారే దొంగతనానికి పాల్పడ్డారా లేక ఇతరుల ప్రమేయం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 38 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**-పేదవాడి ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం**



రాప్తాడు మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో, ఆయా మండలాల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 38మంది లబ్ధిదారులకు సుమారు రూ. 12 లక్షల 80వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారికి.. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్ద ఎత్తున సాయం చేస్తున్నట్టు వారు తెలిపారు.

## 29 వార్డ్ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

హిందూపురం మేజర్ న్యూస్:- మున్సిపల్ పరిధిలో ని 29 వార్డుల్లో గల ఇందిరమ్మ పార్కు లో" స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ రోషన్ అలీ హాజరై సచివాలయ సిబ్బంది, ప్రజలతో కలిసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.పార్కులో పేరుకుపోయిన చెత్తాచెదారం ఏరి వేత, పిచ్చి మొక్కలు తొలగింపు, పార్క్ మొత్తం శ్రమదానంతో శుభ్రత గావించారు, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారమని కౌన్సిలర్ రోషన్ అలీ పేర్కొన్నారు, పరిసరాల పరిశు భ్రతను ఉంచుదాం ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాం అనే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో శ్యానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సచివాలయ సెక్రటరీలు రమేష్, కుమార్, మేస్త్రి నవీన్ , వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## గాయత్రి దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు బుధవారం వేకువ జామునే కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశిష్ట పూజలు జరిపారు. అమ్మవారికి ప్రత్యేక వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి గాయత్రి దేవి రూపంలో కొలువు దీర్చారు. అనంతరం గాయత్రి దేవి రూపంలో కొలువైన కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకం, విశిష్ట అర్చనలు, విశేష పూజలు జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాలు పురస్క రించుకొని ఆలయ ప్రాంగణం విద్యుత్తు దీపాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ



కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గాయత్రి దేవి అలంకారంలో ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు భక్తులు చౌడేశ్వరి దేవిని దర్శించుకుని, అమ్మ ఆశీర్వచనం తీసుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

**- కౌన్సిలర్ రేష్మ పర్వీన్**

తాడిపత్రి, మేజర్ న్యూస్: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణంలోని 27వ వార్డు లో కౌన్సిలర్ రేష్మ పర్వీన్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ఆసుపత్రి పాలెంలో బుధవారం పర్యటించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కార దిశగా ముందుకెళ్తమన్నారు. ప్రతినిత్యం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పట్టణాభివృద్ధి, ప్రజా సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని అన్నారు.



## గలిబిపల్లిలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు

లేపాక్షి మేజర్ న్యూస్ : పంచాయతీ పరిధిలోగల గలిబి పల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు అదేవిధంగా మరి కొంతమందికి మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు ఈడిగ శివ శంకర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే నందమూరి బాలయ్య ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు ఆరోగ్య రథం ద్వారా 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

